నవశక్తి

Vol. 1, no. 25

(Jun. 15, 1938

బెజవాడ, 1938

Record no. 682

Navaśakti

Vol. 1, no. 25

(Jun. 15, 1938)

Bejavāḍa, 1938

Record no. 682

NAVASAKTI Telugu Weekly Regd. No. M. 3824

నవశక్తి

కార్మిక కర్షకులారా! ఏకముగండు!!

సాలు చందా 3-0-0 ప్రకటన : ప్రతి బుధవారము సంపాదకుడు : [illegible]


సంపుటం 1 | 15—6—38 | బెజవాడ | సంచిక 25

★



చైనా యుద్ధ చిత్రము.

ఈ నెల 12 వ తేదీని దేశమంతటా చైనా దినోత్సవం జరిపారు.



మద్రాసు ప్రధాని

మద్రాసు రాష్ట్రంలో

పౌరస్వత్వ హక్కులు

1. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించాలి

2. విడుదల చేయాలసిన రాజకీయ ఖైదీలు

ప్రేమ ప్రకాశ్, హజారా సింగ్, ఖుశీరాం, శంభునాథ్, బచ్చు లాల్.

(ఢిల్లీ బ్యాంకు, మద్రాసు బాంబు కేసు ఖైదీలు)

శ్రీ హరి దాసు, (మన్యంలో పనిచేశారు)

3. నిషేధము తొలగించాలసిన పుస్తకాలు

సామ్రాజ్యవాదము, కమ్యూనిస్టు కరపత్రము, కారల్ మార్క్సు ఉపదేశములు, 1905 రష్యను విప్లవము, వినాయక సావర్కారు జీవితము, రాజనీతిసారము, నీతిమంజరి, అభినవభారత చరిత్ర.

4. రద్దు చేయాలసిన నిర్బంధ చట్టాలు


ప్రెస్సు ఆక్టు, క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టు, 124, A, సెక్షను, 108 సెక్షను, 144, 153, A. 144 కమ్యూనల్ తగాదాలకే వర్తింప జేయాలి.

5. క్రొత్తపట్టణముపై నిషేధము తొలగించాలి

6. పోలీసు అధికారాలను అరికట్టాలి

సభలలో సి. ఐ. డి. పోలీసు రిపోర్టింగు మానివేయాలి. పోలీసులు ప్రజాసేవకుల వెంటాడడము ఆపివేయాలి.

షోలాపూర్ ఖైదీల విడుదలకై ఆందోళన



బొంబాయి ప్రధాని

మదరాసు

మే 24 వ తేదీని కాం. సో. పార్టీ యొక్కయు, ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు యొక్కయు సంయుక్త యాజమాన్యాన్ని జరిగిన బహిరంగ సభలో, షోలాపూర్ ఖైదీలపై చేయబడ్డ అమానుష చర్యలను ఖండిస్తూ, కొరడా దెబ్బల శిక్షను రద్దుచేయాలని కోరుతూ పలువురు ఉపన్యసించారు. రాజకీయ ఖైదీల విషయంలో గాంధీగారు కాంగ్రెసేతర రాష్ట్రాలలో యెన్నో ప్రయత్నాలు చేస్తూంటే, కాంగ్రెసు మంత్రివర్గము పరిపాలిస్తూన్న బొంబాయి రాష్ట్రంలో యిట్టి నిరంకుశ చర్యలు నిర్విఘ్నంగా జరగడం ఆశ్చర్యకరమని పి. ఆర్. కె. శర్మగారు ఉపన్యసించారు.

మంతెనవారి పాలెం

ఆర్థిక, రాజకీయ పాఠశాల దిగ్విజయంగా సాగుతూ ఉన్నప్పుడు, విద్యార్థులూ ఉపాధ్యాయులూ షోలాపూర్ దినోత్సవాన్ని జరుపుటకు పెద్ద బహిరంగ సభను సమావేశపరచారు. కామ్రేడ్ మద్దూరి అన్నపూర్ణయ్య సభాధ్యక్షత వహించారు. బిజాపూరు నగర వాస్తవ్యులును, బిజాపూర్ జిల్లా కాంగ్రెసు కార్యదర్శియు, పాఠశాలయొక్క విద్యార్థులలో ఒకరును అయిన కామ్రేడ్ దూబే తమ బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు మంత్రివర్గమే యిట్టి అఘాయిత్యాలను సహించి ఊరుకొంటూన్నదంటే, దానికి కారణం, తగినంత ప్రజావొత్తిడి లేకపోవడమే ననియు, కాబట్టి దేశమంతటా షోలాపూర్ ఖైదీలను విడుదల చేయుటానికి, కొరడా దెబ్బల శిక్షను రద్దుచేయ దానికి ఆందోళన సల్పవలసి యుంటుందనియు హెచ్చరించారు.

కాన్పూర్

20,000 మంది కార్మికులు కాన్పూర్‌లో జరిగిన బహిరంగ సభకు వచ్చి, బిజాపూర్ జైలులో జరిగిన ఘోర నిరంకుశ చర్యయెడల తమ తీవ్రమైన అసమ్మతిని తెలియపరచుచు తీర్మానించారు. సభలో పలువురు కార్మిక నాయకులు మాట్లాడారు.

కలకత్తా

"నిరంకుశ సామ్రాజ్య వాదులు కాంగ్రెసు సంస్థయొక్క పలుకుబడిని చెడగొట్టటానికి వేసిన యెత్తులలో ఇది ఒకటి. కాంగ్రెసు మంత్రివర్గము వారియెత్తును ధైర్యముగా యెదుర్కొవలసి యున్నది. సార్దేశాయిగారు మొదలైన రాజకీయ ఖైదీలను తక్షణమే విడుదల చేయాలి. వారి కోరికలను దేశమంతా ఏకగ్రీవంగా అంగీకరిస్తోంది. వారి విడుదల అయ్యే వరకూ ప్రజలు ఊరుకోరు."

అనే తీర్మానం, కలకత్తా మేయరు యొక్క అధ్యక్షతక్రింద, కాంగ్రెసు, సోషలిస్టు, రైతు, కార్మిక, విద్యార్థి సంఘాల యాజమాన్యాన్ని జరిగిన బహిరంగ సభలో ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

బొంబాయి

యఫ్ వార్డు కాంగ్రెసు కమిటీ, భారత పౌర స్వాతంత్ర్య సంఘము, కాంగ్రెసు సోషలిస్టు పార్టీ, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ల సంయుక్త యాజమాన్యాన్ని జరిగిన బహిరంగ సభలో అనేక కాంగ్రెసు, కార్మిక నాయకులు ఉపన్యసిస్తూ, షోలాపూర్ ఖైదీలపై చేయబడిన అత్యాచారాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ అమానుష చర్యకు కారకులైన జైలు ఉద్యోగస్థులపై వెంటనే చర్య తీసుకోవాలని తీర్మానించారు.

పూనా

పూనాలో జరిగిన బహిరంగ సభలో కామ్రేడ్ లిమాయెగారు మాట్లాడుచు, షోలాపూర్ కామ్రేడ్సు రాజకీయ ఖైదీల విడుదలకొరకు ఆందోళన చేయడం కాంగ్రెసు కార్యక్రమాన్ని కొనసాగించడమే ననియు, అట్టివారిని ఎరస్టుచేసి, కొరడా దెబ్బలకు గురిచేయడం కాంగ్రెసుప్రతిష్టను భంగపరచడం అనియు, వెంటనే కాంగ్రెసు మంత్రులు జైలు ఉద్యోగస్తులపై చర్య తీసుకొని కాంగ్రెసు సంస్థయొక్క గౌరవాన్ని కాపాడవలెననియు ఉపన్యసించిరి.

అహమ్మదాబాద్

కార్మికులు, కాంగ్రెసువాదులు, సోషలిస్టులు సమావేశమైన పెద్ద బహిరంగ సభలో, బొంబాయి మంత్రివర్గము సామ్రాజ్యవాదుల నిరంకుశ చర్యలకు లొంగరాదనియు, తక్షణమే షోలాపూర్ ఖైదీలను విడుదల చేయాలనియు తీర్మానించారు.

గుజరన్వాలా

గుజరన్వాలా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ యొక్క యాజమాన్యాన్ని జరిగిన బహిరంగ సభలో, కొరడా దెబ్బలకు కారకులైన ఉద్యోగస్థులపై కాంగ్రెసు మంత్రులు తగిన చర్య తీసుకోవాలని తీర్మానించారు.

పత్రికలు

ఫ్రీప్రెస్ ఆఫ్ ఇండియా, బొంబాయి క్రానికల్, బొంబాయి సెంటినెల్, ప్రతాప్ మొదలైన జాతీయ పత్రికలన్ని యీ అక్రమ చర్యను ఖండించాయి.

ప్రజలు ఏక కంఠంతో మొరపెట్టారు. మంత్రులే కార్యరంగంలోకి దుమకాలి. ఉద్యోగస్తుల్ని దండించాలి. షోలాపూర్ ఖైదీలను విడుదల చెయ్యాలి. కొరడా దెబ్బల శిక్షను రద్దుచేయ్యాలి.

శ్రీ హరిదాసు

శ్రీ హరిదాసు విడుదల విషయమై ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులగు పట్టాభిగారు, ఆంధ్రరాష్ట్ర రైతు సంఘము వారికి ఇట్లు తెలియజేశారు.

"శ్రీ హరిదాసుగారి విషయము ఒరిస్సా ప్రధానికి తెలియజేశాను. వారు విచారించెదమని చెల్పారు. ఇదివరకే తమకీ విషయము జ్ఞప్తి చేయనందులకు ఒరిస్సా ప్రధాన మంత్రిగారు చింతిల్లుచున్నానని తెల్పినారు."

విశాఖమండల ద్వితీయ యువజన మహాసభ. 4—6—38

తీర్మానాలు :

(1) ఢిల్లీ బ్యాంకు కేసు శిక్షితులను, మన్యంలో పనిచేసిన శ్రీ హరిదాసుగారిని వెంటనేవిడుదల చేయవలసినదని ప్రభుత్వమును కోరుచూ, విడుదల యగువరకు ప్రజలెల్లరు తీవ్రముగా ఆందోళన సాగించవలెనని ఈ సభవారు కోరుచున్నారు.

(2) కమ్యూనిస్టు కరపత్రము మొదలుగాగల పుస్తకాలపై నిషేధం తొలగించకనే, ప్రెస్‌యాక్టు క్రింద "1905 రష్యన్ విప్లవం" అనే పుస్తకాన్ని నిషేధించి నందులకు తీవ్ర అసమ్మతిని తెల్పుచూ, నిషేధము తొలగించవలెననియూ, పౌరస్వత్వ హక్కులకు భంగకరమైన ప్రెస్సు ఆక్టును రద్దుపరచి, కొత్తపట్టణముపై నిషేధం తొలగించ వలెననియు కాంగ్రెసు మంత్రివర్గమువారిని ఈ సభవారు కోరుచున్నారు.

(3) కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక ననుసరించి, వెంటనే పౌరస్వత్వ హక్కులకు భంగకరమైన కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించ వలసినదని ఈసభవారు కోరుచున్నారు.

(4) రాజకీయ సభలకుగాని, రైతు కార్మిక యువజన సభలకుగాని, పోలీసులు హాజరు కావలసిన ఆవశ్యకత లేదని ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెసు మంత్రివర్గమువారైన గుర్తించనందులకు చింతిల్లుచు, అట్టి చర్య లనవసరమని పోలీసుశాఖకు ఉత్తరవు చేయవలెనని ప్రధానామాత్యులు ఈ సభ వారిని కోరుచున్నారు.

భీమవరం తాలూకా రాజకీయ మహా సభ 7—6—38.

ఢిల్లీ బాంబుకేసు ఖైదీలను ప్రధానమంత్రిగారు రాజకీయ ఖైదీలుగారని విడుదల గావించకుండుట అన్యాయము. ఎట్టిషరతులు లేకుండవారిని విడుదలచేసి, కాంగ్రెసు సంస్థ గౌరవము కాపా

(మిగతా 4 వ పేజీలో)

పౌరసత్వపు హక్కులు

(3 వ పేజీ తరువాయి)

తవలెనని, పుస్తకాలపై నిషేధం తొలగించాలని ఈ సభవారు మంత్రివర్గమును వేడుచున్నారు.

(5) భారతదేశ స్వాతంత్ర్యముకై బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో స్థిరముగా పోరాటమును సాగించే భారతదేశ కమ్యూనిస్టు పార్టీపైగల నిషేధపుటుత్తర్వులను, ఆ పార్టీ కాగితాలపై నిషేధమును తొలగింప వలసినదని, రాష్ట్ర కాంగ్రెసు మంత్రివర్గాలను, అఖిల భారత కాంగ్రెసు కమిటీ, [illegible] ఈ సభవారు కోరుచున్నారు.

★

అనంతపురం తాలూకా [illegible] గ్రామ కాంగ్రెసు కార్యస్థానము 1-6-48 సమావేశమై గావించిన తీర్మానములు.

(1) పౌరసత్వపు హక్కులకై పోరాట మొనర్చిన మన కాంగ్రెసు మంత్రులు ఇంత వరకు మనలోని సామ్రాజ్య తత్వాన్ని నాశనము చేయుటకై పూనుకొన్న కమ్యూనిస్టు పార్టీపై నిషేధాన్ని తొలగించు విషయమై తగు శ్రద్ధవహించ లేదనియు, ఈ పార్టీపైన వారి కర్తవ్యమును ఇంతను నెరవేర్చలేదని, హెచ్చరించుచు ఇకనైనను శీఘ్రముగా నిషేధము తొలగింప వలెనని ఈ సభవారు కోరుచున్నారు.

(2) కంభంపాటి [illegible] మొదలగు ఢిల్లీ కుట్ర కేసు ఖైదీలింకను జైలులో నున్నప్పటికి మన మంత్రివర్గము వారు "మద్రాసు జైళ్లలో రాజకీయ ఖైదీ లెవ్వరును లేరనుట" చాల శోచనీయము. వీరి విడుదలకు, వీరిని శిక్షించిన మద్రాసు ప్రభుత్వమే బాధ్యులు గనుక, ఇతర జైళ్లలో నివసించే ప్రాంత ప్రభుత్వములైన యు. పి., పంజాబు మంత్రివర్గము వారు, వారి విడుదలకు బాధ్యులు కాకపోవుటచే, మద్రాసు ప్రభుత్వము, వారిని వెంటనే విడుదల చేయ వలసినదిగా ఈ సంఘమువారు తీర్మానించు చున్నారు.

రే ల ప్రో లు

జూన్ 8వ తేదీన కృష్ణాజిల్లా రేలప్రోలులో దేశోద్ధారక పఠనాలయంలో బహిరంగ సభ [illegible] సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై ఈ తీర్మానములు గావించింది.

(1) భారత కమ్యూనిస్టు పార్టీపై నిషేధము పౌరసత్వ హక్కులను భంగము కల్గించుచున్నది గాన వెంటనే పై నిషేధము తొలగింపవలెనని ప్రభుత్వమువారిని ఈ సభవారు కోరుచున్నారు.

(2) ఢిల్లీ కుట్ర కేసు మద్రాసు బాంబు కేసు ఖైదీలను విడుదల చేయవలసినదిగా ఈ సభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

వెంకటగిరి

4—6—38 న వెంకటగిరిలో [illegible] రామనాథంగారి అధ్యక్షత క్రింద సమావేశమైన బహిరంగ సభలో క్రింది తీర్మానాలు ఆమోదింపబడినాయి.

(1) కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించాలి.

(2) రాజకీయ ఖైదీల విడుదలచేయాలి.

(3) ఇదివరకు నిషేధింపబడిన, ఇప్పుడు నిషేధించిన గ్రంథాలపై నిషేధము తొలగించాలి.

(4) నిర్బంధ శాసనాలు తొలగించాలి.

(5) క్రొత్తపట్టణంపై నిషేధం పోవాలి.

కార్మిక సమస్యలు

కాన్పూరు సమ్మె.

కాన్పూరు సమ్మె ఆరంభమయి నెలరోజుల పైగా అయింది. యజమానులు రాజీకి వచ్చే సూచనలేమి లేవు. కార్మికులు చాల పట్టుదలతో పోరాటము సాగిస్తూ ఉన్నారు. "గెల్చి పనులోకైనా వెళ్లాలి లేక చావనైనా చనిపోవాలి కాని యజమానులకు లొంగము"ని వీరి నినాదాలు.

పికెటింగు తీవ్రంగా సాగుతూ ఉంది. గుమాస్తాలను కూడ మిల్లులలోనికి పోనివ్వడము లేదు. కాన్పూరు కాంగ్రెసు కమిటీ, కాన్పూరు కూలీల సంఘమును రెండునూ, పోనివ్వకూడదనే నిశ్చయించు కున్నాయి. గుమాస్తాలను పోనిస్తే, వారు లోపలనుండి సమ్మెను భగ్నము చేయడానికి ప్రయత్నిస్తారని ఇంతకు ముందటి అనుభవం తెలుపుతూ ఉంది. జలకంబర్ అనే కాంగ్రెసు శాసనసభా సభ్యులు కూడ పికెటింగు చేశారు. గుమాస్తాలు తాము పనిలోకి పోని రోజులకు జీతాలు రాకపోవడమే గాక, తమ ఉద్యోగాలు కూడ పోతాయని భయపడి రాత్రి పంటిగంటకు కొంతమంది లోపలికి వెళ్లారు. వారికి భోజన సదుపాయాలు దొరక నివ్వకుండా పికెటింగు జరుగుతూ ఉంది. కార్మిక సంఘము వీరుకూడ పనినుండి మాని వేస్తే వీరి ఉద్యోగాల కెట్టి భయమూ లేదని, సమ్మెలో చేరినవారందరిని తిరిగి పనిలో పెట్టుకునే వరకు తాము సమ్మె సాగిస్తామని ప్రకటించింది.

గూర్ఖా బంట్లు మిల్లులలోకి సరాసరి వెళ్లి తాయి. వారితో సమ్మెను భగ్నము చేయడాని కెవరైనా కూలీలు వెళ్ళకుండా చూడమని రైల్వే అధికారులను రైల్వే కూలీలను, సమ్మెదారులు కోరారు.

సమ్మెకు భంగము కలిగించే వార్తలు గల పత్రికలు పంచిపెట్టబడడము చూచి, సమ్మెదారులు పనిలోకి పోతూ ఉన్నట్లు తప్పుడు వార్తలు ప్రకటింపబడుతూ ఉండడము చూచి అచ్చు పనివాండ్ర సహాయమును, వీనిని అపుటకు కోరారు. సమ్మెలో చేరని గుమాస్తాలకు పాకీపని చేయవలదని పాకీ పనివారి సంఘము వారి సాయమును కోరినట్లు తెలుపుటకే ప్రకటింపబడినది.

సమ్మె ఈవిధంగా కాన్పూరులోని అన్ని అనేకాల కార్మికుల సాయము మాత్రమే గాక ప్రజాసామాన్యం మంతటియొక్క సాయము పొందుతూ ఉంది. సంయుక్త రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఈవిధంగా ప్రకటించింది. "కాన్పూరు కార్మికులు కేవలం తమకోసమే గాక భారత దేశ కార్మికవర్గాని కోసమంతా పోరాడుచున్నారు. అంతేకాదు, వారు మానవ హక్కులకోసం పోరాడుచున్నారు. అందుచే ప్రతి కాంగ్రెసు వ్యక్తి వారియందు సానుభూతిని కన్పర్చాలి. వారి జయాన్ని ఆశించాలి. కాంగ్రెసు కమిటీల న్నింటినీ, ప్రజాసామాన్యము నంతనూ, కార్మికులు ఆరంభించిన ఈ గొప్ప పోరాటానికి అన్ని విధాల సాయము చేయమని రాష్ట్ర కమిటీ హెచ్చరిక గావిస్తూ ఉంది."

"బ్రిటీషు సామ్రాజ్యంతో త్వరలోరానున్న పోరాటములో ప్రజాసంఘటనను ఈ పోరాటము నెలకొల్పుతుంది. మన కాంగ్రెస్ కమిటీ సేవా సమితికాదు. ఒక రాజకీయ సంస్థ. అందుచే కార్మిక పోరాటములో హస్తాని వహించవలసిన విధి మనకు గలదు"ని కాన్పూరు కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు [illegible] ప్రకటించాడు. ఏ విధంగా కాన్పూరు కాంగ్రెసు కమిటీ కార్మిక పోరాటంలో పాల్గొంటుందీ ప్రతివారికీ తెలసిందే.

భారతదేశంలోని పౌరసత్వ హక్కుల కోసం, సంఘాలు ఏర్పర్చు కోడానికి, జీవిత సౌకర్యాల కోసం పోరాటము సాగించడానికి కావలసిన ప్రాథమిక హక్కులకోసం ఈ పోరాటము సాగుతూ ఉందని బ్రిటీషు ప్రభుత్వం గ్రహించింది. దీనిని అణచి వేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. 1000 మంది ఆదనపు పోలీసులను కాన్పూరుకు తెచ్చింది. స్త్రీలు పికెటింగుకు ఆరంభిస్తే, వారికోసం స్త్రీ పోలీసులను నియమించింది. 144 వ సెక్షను కార్మికులకు వర్తింప జేసింది. కాని, సాయుధులైన మిల్లు యజమానుల బంట్రోతులకు వర్తింప జేయలేదు. పికెటింగు చేయుచు మిల్లులలోకి ప్రవేశించే వారికి అడ్డంగా పడుకోడానికి వీలు లేకుండా పోలీసులను నిలబెట్టింది. ఇన్ని చేస్తే మాత్రం ఏమి? కార్మికులు తమ పోరాటము మానలేదు. ఒకరు కూడ పనికి పోలేదు. రెడ్ వాలంటీర్ల దళము 3000 కు పెరిగింది. పని చేసే స్త్రీలూ, పనిచేసే పురుషుల భార్యలు కూడ పికెటింగుకు పూనుకుంటున్నారు. కష్టాలను ఎదుర్కొంటున్నారు. కార్మిక బాలురు తమ చేతులలో ఎఱ్ఱజెండాలు పుచ్చుకొని ఇంటి ఇంటికి, పేట పేటకు విప్లవనినాదాలు వేయుచు తిరుగుచున్నారు. కార్మిక వర్గమంతా వృథ సంఘములో, విప్లవంతో ముందుకు సాగుతూంది. ఎన్నో కార్మిక పోరాటాలలో పాల్గొనిన కామ్రేడ్ ఆర్. డి. భరద్వాజ్ కూడ, ఈ పోరాటాన్ని చూచి చకితులై పోయున్నారు. "మనుష్యులలో భావంతము కలిగించా పేమిటి! [illegible] ఈ చైతన్యం ఎక్కడిది. అగ్నిపర్వతంలా ప్రజా విప్లవశక్తి ప్రజ్వరిల్లుతూ ఉంది." అని అన్నారు.

సంయుక్త రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఆదేశాను సారము రాష్ట్రమంతా జూను 8 వ తారీఖున కాన్పూరు దినోత్సవం జరిపి, చందాలు ప్రోగు చేశారు. అలహాబాదు కాంగ్రెసు కమిటీ 200 రూ. లు, 50 మణుగుల ధాన్యమును ప్రోగుచేసింది. జిల్లా కాంగ్రెసు కమిటీ 1500 మణుగుల ధాన్యమును ప్రోగుచేయడానికి పూనుకుంది. అయితే రోజుకు 25000 రూపాయలు సమ్మె మూలంగా త్యాగముచేస్తూ ఉన్న 50000 మంది కార్మికులకు సహాయము చాలదు. రాజేంద్ర ప్రసాద్‌బాబు కమిటీ సూచించిన సౌకర్యాలు అన్నింటిని అమలు జరుపడానికి పూనుకుంటామని చెప్పి వెంటనే ఈక్రింది షరతుల నంగీకరిస్తే సమ్మె మానివేస్తామని ఒక రాయబారాన్ని ప్రభుత్వం వద్దకు కార్మికులు పంపించారు.

1. కనీసపు జీతము నెలకు 15 రూపాయలు.

2. పనిలోనుండి తీసివేసిన 500 మందిని, పనిలోకి తీసుకోవాలి. మరెవరినీ పనిలోనుండి తీసివేయ కూడదు.

3. ఉదయము కొన్ని గంటలు, తిరిగి మధ్యాహ్నము, సాయంకాలము కొన్ని గంటల వంతున పని చేయించే పద్ధతి మాని వేయించాలి.

4. పనిలోనుండి ఎవరినైనా తీసివేస్తే వారి విషయమై విచారించి తీర్పు చెప్పడానికి మధ్యవర్తి సంఘాల నేర్పరచాలి.

ఆలోచించి, ఆలోచించి కాంగ్రెసు మంత్రివర్గము బ్రిటీషు ప్రభుత్వపు బొత్తిడిని యజమానుల యొత్తిడిని కూడ లక్ష్యము చేయక, ఏదికైనా ఈ కోరికలను అంగీకరించింది. అయితే కాన్పూరు మిల్లు యజమానులు దీనిని అంగీకరించే సూచనలేమి లేవు. కామ్రేడ్ జవాహర్లాల్ నెహ్రూ యూరపుకు వెళ్లుతూ వెళ్లుతూ కాన్పూరు కార్మికులకిచ్చిన సందేశాన్ని ప్రతి వ్యక్తి జ్ఞాపకముంచుకోవాలి.

"దేశమందున్న కార్మికులంతా మీపై ఆశ పెట్టుకొని మీ పోరాటాన్ని చూస్తున్నారు. ఈ పోరాటము మీ స్థితినేగాక వారి భవిష్యత్తునుకూడ పరిష్కరించేది. దేశమందలి కాంగ్రెసు వారంతా మీ పోరాటాన్ని ఆదరంతో చూస్తున్నారు. ఎందుకంటే దీని ఫలితము దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకైనా తీసుకపోతుంది లేక వెనక్కైనా నెట్టుతుంది. అందుచే ప్రతి వ్యక్తి ఈ పోరాటానికి సాయము చేయాలి. కార్మికులలో చాలమంది చాల నష్టపడుచున్నారు. ఆకటికి మాడుచున్నారు. మాటలతో వారికి సానుభూతి తెలియజేస్తే చాలదు. నిజమైన సహాయము చేయాలి." గ్రామ గ్రామాన సభలు జరిపి చందాలు వసూలుచేసి మజదూరు సభకు (కాన్పూరు) పంపించాలి.

★

నాగపూరు కార్మికులు

నాగపూరు కార్మికుల విషయమై విచారించడానికి ఏర్పరచబడిన అధికార కమిటీ సూచనల పసంతృప్తి తెలియజేసి తాము కోరిన రీతిని ఈవరకు తగ్గించిన జీతాలలో కనీసము నూటికి 75 వంతైన తిరిగి ఇవ్వకుంటే సమ్మె చేస్తామని కార్మికులు మధ్యరాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి ఉండినందుకే. అచ్చటా కాంగ్రెసు ప్రభుత్వమయినా, కార్మిక నాయకులు తమ దృక్పథ మేమిటో ఇంతవరకు తెలియజేయ లేదని అందుకోసమే ఇంత కాలమూ ఏ నిర్ణయానికీ రాక వేచియున్నామని ప్రకటించింది. నాగపూరు బట్టల కార్మికులంతా ఈ విషయము చర్చించి జూలై 1 నుండి జనరల్‌స్ట్రైక్ జేయడానికి నిశ్చయించారు.

★

మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గము, మధుర మిల్లుల తగాదాను, కోయంబత్తూరు మిల్లుల తగాదాలను కార్మికులకు కొంత అనుకూలంగా పరిష్కరించింది. ముఖ్యంగా కోయంబత్తూరు కార్మికులకు నిర్ణయించిన కమిటీ వారికీ క్రింది హక్కులను నివ్వవలసినదిగా రిపోర్టువ్రాసింది.

(1) నేర్పరులైన పనివారలకు నెలకు కనీసము 13 రూపాయలు జీతము, 2 రూపాయలు బోనసు,

(2) మామూలు పనివారలకు నెలకు 11 రూపాయలు జీతము. 1 రూపాయి బోనసు.

(3) 30 రూ. లు లోపు జీతమున్నవారికి కొంతమందికి నూటికి 5 వ వంతు మొదలు 25 వంతులు వరకు హెచ్చించాలి.

(4) అన్ని మిల్లులలో ఒకే రకమైన జీతాలు.

(మిగతా 13 వ పేజీలో)


సర్దార్ పృధ్వీసింగు

ఆత్మకధ

"సాహస కార్యములతో కూడుకొని యున్న తన జీవిత చరిత్రను వ్రాయవలసినదని నేను కోరితిని. నాకు తెలిసినంతవరకు ఆయన లజ్జ పడవలసిన పని యేమియూ చేయ లేదు"—ఇదీ పృధ్వీసింగును గూర్చి మహాత్ముని అభిప్రాయం.

ఆఫ్‌గన్‌స్థాన్‌లో గురుముఖ సింగుతో పాటు తాము బడ్డకష్టాలను వివరిస్తూ పృధ్వీసింగు ఇదివరకే వ్రాసిన ఈ అమూల్య వ్యాసాన్ని ప్రకటించుటకు గర్విస్తున్నాం.

— సంపాదకుడు.



కామ్రేడ్ గురుముఖసింగ్

అంధకారంలో ఒక దుముకు

అపాయకరమైన పనులు ఉద్రేకమైన చేతలంటే ధైర్యంగల యువకులకెంతో సంతసము. కాని మేము పిన్నలమూకాము; మాలో యౌవనోద్రేకమూ లేదు. ఇదివరకెవరూ అడుగని ఆఫ్ఘను దేశపు పర్వత ప్రాంతాలలోనికి బయలుదేరాము. మా మనస్సును అన్నిటికంటే వేధించుచున్నది వొకేవక ఆలోచన. మాతృదేశంచేరి మా అనుభవాలను ఇదివరకే భారతదేశ కష్టజీవుల విముక్తికొరకు పనిచేయుచున్న వారికి నివేదించి, వారికి తోడుపడాలని. ఈ ఆలోచనే మమ్మ 1933 జూన్‌లో ఒకరోజున అపాయకరమైన ఆ ప్రయాణానికి ప్రోత్సాహమిచ్చింది.

భావోద్రేకంవల్లగాని, తిరుగుడు కులాసా తీర్చుకోవాలనే కోర్కెవల్లగాని మేము బయలుదేరలేదు. ఇండియాలోకివచ్చే ఏ మార్గాన్నైనా మేము కాలిడరాదు. (శిక్షితుల మగుటచే రాజాలము). మంచుతో ఆవృతమైన హిందూకుష్ పర్వతశిఖరాల మధ్యనుండి చొరవచేసికొని వచ్చుటే మాకు మిగిలిన ఒకే ఒకమార్గం. మా యీ ఘటను గురించి చెప్పుట, భారతీయ విప్లవయువకులకు, విప్లవ ఉద్యమంలో తప్పనిసరిగా ఎదుర్కొనవలసి వచ్చే భీకర ఘటనలను ఎరుకపరచడానికే.

మొదటి మెట్టు

నా సహచరుడు కామ్రేడ్ గురుముఖ్‌సింగ్ కొంతకాలం ఆఫ్ఘన్ దేశములో నివసించుటచే దేశాన్ని బాగా ఎరుగును. కాని ఒక రాజకీయ ప్రవాసికి అదేమీ లాభకారికాదు. అతడు స్నేహితులను పరిచయుర్ని కలిపికొనజాలదు. పగటివేళల బహిరంగంగా గుర్తింపబడునని భయము.

మేము బెర్లిన్ నగరంలోవున్న కాలంలో ఆఫ్ఘన్ దేశపు చక్కని మ్యాపు సంపాదించాము. దీని సహాయంతో మేము, గురుముఖ్‌సింగును ఎరుగనటువంటి తూర్పు ప్రాంతాల నుండి మా ప్రయాణపు ప్లానును వేశాము. ఆఫ్ఘన్ సరిహద్దులో ఒకస్నేహితుని కలసికొన్నాము. అతన్ని "హుకుంసింగ్" అని పిలుస్తాము. అతడూ మావలెనే ఆఫ్ఘన్ ప్రభుత్వపు అనుమతి పత్రం లేకుండానే భారతదేశం రావాలని కోరుచున్నాడు. అతని సహచర్యం మాకు ఎంత సాయపడిందో మీరు ముందు తెలసికొంటారు.

ఆఫ్ఘన్ సరిహద్దు దాటకముందే మనుష్య సంచార మెరుగని అతిథుల మిర్రింగివేసే హిందూకుష్ పర్వతాల్లో తిరుగునప్పుడు అనేక భీకర ఘటనలు జరిగాయి. "ఆక్స్యాన్" లేక "ఆముదర్యా" నది, సోవియట్ రష్యాకు ఆఫ్ఘన్ దేశానికి సరిహద్దుగా ప్రవహించుతూంది, ఆ ది వడిదుడుకుగా గర్జిస్తూ ప్రవహించే వెల యేరు. కొన్నిచోట్ల చాలలోతు. ఎప్పుడైనా ఆనదిని దాటుటకు ప్రయత్నించుట చాలా ప్రమాదకరము. ఆనది ఒడ్డుకు చేరునప్పటికి మాచూపుల్లో ఆకాశంగం నిశ్చ్రహ గోచరమయింది. మాకేమీ తోచలేదు. అయినా నురుగులు గ్రక్కుతున్న అలల వైపు చూస్తాంటే - తల్లిని సముద్రాన్ని చేరుటకు పరుగిడుచున్న అప్రవాహపు గర్జనలు వింటూంటే, — రాతి కొండలు చీల్చుకొనిపోవుచున్న ఆనది మా హృదయాల్లో ఒక పిచ్చికోర్కెను — మాకు ప్రియమైన ఆత్మీయుల కలసికోవాలనే, ఏమైనాసరే కలసికోవాలనే కోర్కెను — రగుల్కొల్పింది. ఆరాత్రే మేము ముగ్గురము రెండు గుర్రాలతో నదిని దాటాము.

మా అరెస్టు

గడచి గట్టెక్కినందులకు మమ్మ మేమే అభినందించుకొన్నాము. కాని మాకష్టాలకు యిదే మొదలు. మాకు ముగ్గురకు రెండే గుర్రాలున్నాయి. రోజులతరబడి ప్రయాణం చేస్తున్నాం. నదిని దాటుటలో పడిన శ్రమ విపరీతం. ఆ కొండనెక్కు ప్రయాణం చేసే స్థితిలో మాశరీరాలు లేవు. అయినా ఆగి విశ్రాంతి తీసికోజాలము. పరిస్థితులు మమ్మ సహింపరాని-విసుకు జనించే - అప్రయాణాన్ని కొనసాగించడానికి తొందరజేసాయి. రాత్రల్లా ప్రయాణం చేసి సూర్యోదయమగుసరికి 20 మైళ్లు దేశంలోకి వెళ్లాము. అశ్చర్యం! ఎదురుగా వస్తున్న పోలీసువాళ్ల చేతుల్లో వెళ్లిపడ్డాము. ఇరుకైన లోయలో వున్నాము గాన తప్పించుకొనే మార్గం లేదు. ఆదోవకు రెండువైపుల ఎత్తైన పర్వతాలున్నాయి. అదృష్టం మీద భారం వేసి వూరుకొన్నాము. పోలీసులు వెంటనే మా ఆకారాన్ని చూచి విదేశీయులమని గ్రహించారు. ప్రశ్నించి మావద్ద పాస్‌పోర్టులు లేవనీ, ఆ దేశంలో మా ప్రయాణానికి కారణం చెప్పలేక పోయామనీ తెలసికొన్నారు. వెంటనే మమ్మ అరెస్టు చేసారు. మేము నది దాటిన చోటనే వున్న సెంత్రీకి తీసుకువెళ్లారు.

అప్పటికి మేము శారీరకంగా అలసిపోయాము. అరెస్టు-విచ్ఛిన్నమైన మాప్రయత్నం మానసికంగా కృంగదీసింది. కాని ధైర్యము తెచ్చుకొని సమయస్ఫూర్తిగా పనిచేసాము. సరిహద్దు పోలీసులతో వేసినయెత్తులు జయప్రద మవడంవల్ల ఛార్జిలో ఉన్న ఉద్యోగి మమ్మ సివిల్‌గార్డు క్రింద ఖానాబాద్ గవర్నరు దగ్గరకు పంప నిశ్చయించాడు.

ఫైజాబాద్‌కు అటనుండి ఖానాబాద్‌కు వెళ్లే దోవలో మాకు గార్డులతో అనేక తగవులు వచ్చాయి. మా సామాన్లు హరింపజూచిన ఆ సిపాయిలు, ఉద్యోగులతో దెబ్బలాడవలసి కూడావచ్చింది. నెలరోజుల ప్రయాణం. తరువాత చివరికి వేసారి బాదక్‌షాన్ రాష్ట్ర ముఖ్య పట్టణం ఖానాబాద్ చేరుకొన్నాము.

జామీనుపై విడుదల

ఒక రోజున మాస్నేహితుడు, సహచరుడు "హుకుమ్‌సింగ్" తనకు తెలసిన బాదక్‌షాన్ పెద్దమనిషిని కలసికొన్నాడు. ఈ పెద్దమనిషి ఖానాబాద్‌లో పేరు ప్రతిష్ఠలు కలిగినవాడు. హుకుమ్‌సింగ్ సత్ప్రవర్తనకు పూచీయిచ్చాడు. దానితో హుకుమ్‌సింగ్ లీగల్ పౌరుడుగా మా యిద్దరకు పూచీపడి, మమ్మ విడుదల చేయించాడు. కల్మషమైన ఫ్యూడల్‌ప్రభుత్వంలో జరిగే విషయాలు వర్ణించుట వినోదంగా వుంటాయి గాని విషయాన్నివదలి చాలాదూరం వెళ్లట అవుతుంది. గవర్నరు మమ్ములను రష్యా నుండి వచ్చిన ప్రవాసితులుగా చూచాడు, మేము 20 రోజులలో కాబూలులో విదేశాంగమంత్రి వద్ద హాజరగుటకు ఒప్పుకొన్న తరువాత మర్యాదస్తులైన యిద్దరి పూచీపై విడుదల చేసారు.

(మిగతా 12 వ పేజీలో)

విజ్ఞప్తి

పాఠకులకు

కనీసము 16 పుటలు వేయాలని ప్రారంభించి ఈ సంచికను 12 పుటలతోనే అందించ గలిగాము. క్రొత్త ప్రెస్సు, క్రొత్త స్థలమూ, క్రొత్త చిక్కు లనేకం గల్గించాయి. దీనికి తోడు మామూలుగ రెండు రోజులకు చేరవలసిన గూడ్సులో వేసిన మా ఫైల్సు పది రోజులైనా రాలేదు. ఏ పోలీసుల పరిశీలన క్రింద ఉన్నవో చెప్పలేము.

అందుచే ఎన్నో విషయాలు, అత్యవసరమైన వ్యాసాలు వదలివేయ వలసినందుకు చింతిలు చున్నాము. పాఠకులు మన్నించెదరు గాక. వచ్చే వారంనుండి యథారీతిని 20 పుటలతో వెలువడుతుంది.

చందాదార్లకు

కొంత మంది తాము మా ఏజెంట్లకు చందా డబ్బు ఇచ్చామనియు, పత్రిక రావటము లేదనియూ జాబులు వ్రాస్తున్నారు. మా ఏజంట్లు విధి ప్రకారం నమ్మడానికే మేము బాధ్యులము. వారికి చందా చెల్లించిన వారు వారి వద్దనుండియే పత్రిక తీసికొన వలయును. లేదా ఆఫీసుకు తిన్నగా చందాను మనియార్డరు ద్వారాగాని లేక మా కాన్వాసింగు ఏజెంట్ల ద్వారాగాని పంపించ వలయును. దీనిని అందరు గమనించ ప్రార్థన.

మేనేజరు,
నవశక్తి.

నవశక్తి

15—6—38 బుధవారం

రైతు పోరాటాలు

శాసనసభా ఎన్నికలు పూర్తి అయినాయి. కొంత కాలానికి కాంగ్రెసు మంత్రులధికారానికి వచ్చారు. ఎన్నికలలో కాంగ్రెసు చెప్పిన హక్కులన్నీ వస్తాయనీ, మన ప్రభుత్వమేననీ రైతులు సంతోషించారు. సంతోషించడమే కాదు ఇన్నాళ్ళ ఆదివరకు అనేక బాధలు పెట్టే జమీందారుల ఎదుర్కొనసాగారు. వెట్టి చేయడం మానుకున్నారు. ఇదివరకు [illegible] అన్యాయంగా ఆక్రమించుకొన్న పొలాలు [illegible] ఆక్రమించుకొని పండించుకొన సాగారు. దీనితో జమీందారులలో కలకలము హెచ్చింది. చిన్న చిన్న ముఖాసాదారులు భయపడి రాజీకి తయారయ్యారు. పశ్చిమ కృష్ణా దీనికి ఉదాహరణం. ఈ భయము ఎంతో కాలముండలేదు. కాంగ్రెసు ప్రభుత్వపు రీతి అధికారులకు, జమీందారులకు కొంత తగ్గింది. దానితో జమీందారులు రైతులపై దాడి వెడలారు.

పశ్చిమ కృష్ణాలో కొండపర్వ గ్రామ రైతులపై అనేక కేసులు దాఖలు చేయనారంభించారు. కేసులకు భయపడి బాధపడే రైతుల సాయమునకై వేయించిన కపటత్రం కోర్టు [illegible] నేరం క్రిందకు వచ్చిందని జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు పేట బాపయ్యగారు జెయిలుకు వెళ్లవలసి వచ్చింది. జమీందారులు మరీ చెలరేగారు.

రైతులను కొట్టడానికి కొట్టి బెదిరించడానికి పూనుకున్నారు. గంపలగూడెం జమీను దీనికి దారి చూపింది. ఐదారు మాసాల క్రితం రైతులలో తీవ్రంగా పనిచేస్తూ ఉండిన మురుకుంట్ల వెంకటప్పయ్యగారిని కొట్టడము, తిరిగి ఆ జమీనులోనే కొల్లి బుచ్చయ్యగారికి ఎముకలు విరిగేటట్లు తుంటరులు దొమ్మి చేయడం జరిగింది. దీనికి ఎవరు బాధ్యులో కోర్టులు త్వరలో నిర్ణయించవచ్చును. బుచ్చయ్యగారు చక్కని రికార్డుతో జమీన్ రైతుల కష్టాలను ముఖ్యంగా గంపలగూడెం జమీందారుల దురంతాలను జమీను రైతు విచారణ కమిటీవారి ఎదుట బట్టబయలు చేశారు. దీని ఫలితమే వీరికి దెబ్బలని ప్రజలంతా అనుకుంటున్నారు. విచారణ కమిటీ ఎదుట సాక్ష్యమిచ్చిన అనేకమంది రైతులకిట్టి బాధలు అనేక స్థలాలలో కలుగుతున్నట్లు తెలుస్తూ ఉంది.

దేశములో అనేక ప్రాంతాల నుండి పోలీసు దౌర్జన్యాల గూర్చి సి. ఐ. డబ్ల్యువారి లంచగొండితనాన్ని గురించీ హాహాకారాలు బయలుదేరుతున్నాయి.

ఎవరి సేద్యము చేయించుకుంటే, చేస్తే, వారిదే పొలము అనే బిల్లు వస్తుందని వేలకొలది యెకరాలు గల భూస్వాములు, జమీన్దారులు తమ పొలాలను కౌళ్లకు ఇవ్వ నిరాకరిస్తున్నారు. సాముదాయిక భూములను, రైతు భూములను కలుపుకొని, తమవే ననుటకై తప్పుడు రికార్డును సృష్టిస్తున్నారు. వారిచ్చే తక్కువ జీతాలకు, అసలు జీతాలకే రైతులు పోడానికి నిరాకరిస్తున్నారు. భూస్వాములు పొలాలను బీడులుగా పెట్టివేస్తున్నారు. ఆకటికి కటకట లాడుతూ, దున్నుకోడానికి పొలములేని రైతులందరూ, ఈ విధంగా పంట పొలాలను బంజరు భూములుగా మార్చివేస్తూ ఉంటే సాముదాయిక భూములను, డొంకలను, శ్మశానాలను కూడా ఆక్రమించు కుంటుంటే చూచి సహించలేక పోతున్నారు. వానిని ఆక్రమించి సేద్యము చేయడానికి పూనుకుంటున్నారు.

అదే విధంగా అప్పుల చట్టము వలన ఉన్న అప్పులన్నీ పోక పోవడమేగాక, అసలు అప్పే పుట్టడము లేదు. రైతులు అప్పులు తీర్చుకోలేక ఇవ్వ నిరాకరిస్తున్నారు.

కష్టాలీవిధంగా మితిమీరే కొంది రైతులు తిరుగుబాటు చేయడం సహజము. దానిని సరియైన పద్ధతులలో నడపడములోనే వారి శ్రేయస్సూ, స్వాతంత్ర్య పోరాటాభివృద్ధి రెండూ ఉంటాయి. దీనికి రైతు సంఘాలు పూనుకోవాలి. రాయబారాలు, పిటిషనులు, ఆందోళన స్థితి దాటిపోయింది. రైతులు తమ హక్కులు సంపాదించు కోవాలంటే ప్రత్యక్ష పోరాటానికి తయారు కావాలి. తమకు హక్కు లిమ్మని కోరడముతో తృప్తి చెందక తమ అనాది సిద్ధమగు హక్కు రక్షించుకోడానికి పూనుకోవాలి. ఎల్లకాలము కోర్టులకు తిరుగజాలరు, కాన జెయిళ్లను నింపివేయ వలసి వస్తుంది. ఇది సత్యాగ్రహము, అధికారులతో ఘర్షణ-తీవ్ర ఘర్షణ పడాలని వస్తూందని, కొంద రొద్దు పడవచ్చు. ఘర్షణ పడందే హక్కులు లేవు. అవి రావు కూడ. మన్నా స్టేటులో రైతులు, కాన్పూరు కార్మికులు, ఏవిధంగా తమ హక్కుల కోసం పోరాడుతూ ఉన్నారో అదేరీతి రైతులూ తమ హక్కుల కోసం పోరాడాలి. ఆ పోరాటాలకు కాంగ్రెసు సంఘముల—గుజరాతు, కాన్పూరులోవలె—ప్రజలందరి తోడ్పాటు ఉండేటట్లు చూడాలి. ఈ పోరాటాలు నడిపే బాధ్యత ముఖ్యంగా సోషలిస్టులపై ఉంది. ఈ అవకాశాన్ని వినియోగించుకో లేకపోతే స్వాతంత్ర్య పోరాటాన్ని మరియొక పది సంవత్సరాలు వెనక్కి నెట్టడ మవుతుంది. కాన

జమీన్దారుల దుండగాలను అణచడానికీ,

పోలీసుల, తదితర ఉద్యోగుల లంచగొండితనాన్ని నాశనము గావించడానికీ,

అప్పుల బాధ తొలగించుకోడానికీ,

జమీను రైతులకు రైత్వారీ రైతులకున్నహక్కులైనా వెంటనే సంపాదించు కోడానికీ,

పంట పొలాలను బంజరు భూములుగా మార్చనివ్వకుండా ఉండడానికీ,

పోరాటా లారంభము కావాలి. ఈ పోరాటాలు బ్రహ్మాండంగా పెరిగిపోవాలి. ప్రతిసోషలిస్టూ ప్రతి కాంగ్రెసు వాది, ప్రతిరైతూ ప్రతివ్యక్తీ దీనికి పూనుకోవాలి. ఆంధ్ర దేశంలోని ముఖాసాదారులు, జమీందారులు పోలీసుల సహాయంతో దుండగీంద్రతతో రైతులపై చేసే అత్యాచారాలను ఎలా ఎదుర్కొనాలో నిర్ణయించాలి.

ఆ నిర్ణయానికి, సోషలిష్టులు, రైతులు, కాంగ్రెసువారు కలిసి ఒక సమావేశం జరిపి చర్చించాలి.

కీ॥ శే॥ రాజారావు, సూర్యనారాయణమూర్తి గార్లు

ఒక్క వారంలో రెండు మరణాలు రాజమంద్రిలో. దేవులపల్లి సూర్యనారాయణ మూర్తిగారు 5 వ తేదీ ఉదయం గుండె ఆగి చనిపోయారు. 8 వ తేదీ రాత్రి శ్రీ నారు రాజారావుగారు, కొద్ది రోజులు మంచమెక్కిన తర్వాత విగత జీవులయినారు. 1907 నుండి దేశసేవ చేస్తున్నవారు సూర్యనారాయణమూర్తి గారు. ఆంధ్ర దేశంలోని అన్ని ఉద్యమాలలోను ఆడంబరం లేకుండా పని చేసినవారు. 1930 లో జైలు వాసాన్నికూడ స్వీకరించారు. ఒకప్పుడు స్థితిపరులయ్యు దేశసేవలో దానిని గోల్పోయి నిత్యదరిద్రాన్ని సంతోషంతో అనుభవించి పనిచేస్తున్న వారు. వృద్ధ మాతను, ఆరుగురు పిల్లలను నిరాధారులుగచేసి వెళ్లిపోయారు. దేశమే వారికి దిక్కు. ఎందరు దేశసేవకులో యిట్టి గతిని పొందినారు. జీవించినప్పుడు వారు, వారి కుటుంబములు, తింటున్నారా, పస్తుంటున్నారా, కనుక్కొనే దక్షతలేదు. చనిపోతే వారి పెళ్ళాం, బిడ్డలకు అతీ గతీ లేదు. దేశారాధకుల పోషణ సమస్యను పరిష్కరించుటకు తగిన యేర్పాటు చేయుటకు పూనుకొనుట కాంగ్రెసు సంస్థల ధర్మము.

రాజారావుగారు చిరకాలము నుండియు దేశసేవ చేయుచున్న సత్కీలురు. ఆలిండియా కాంగ్రెసు కమిటీ ఆఫీసులో చాలకాలము కార్యాలయ కార్యదర్శిగానుండి పనిచేసిరి. సత్యాగ్రహోద్యమములో జైలుకేగిరి. గత అసెంబ్లీ యెన్నికలలో కాంగ్రెసు అభ్యర్థియై దిగ్విజయమును గాంచి కులతత్వపునాదిపై అభ్యర్థుల నియామకమును జరుప నవసరములేదని రుజువు చేసిరి.

ఈ యిరువురు ప్రజా సేవకుల కుటుంబాలకు మా హృదయపూర్వక సానుభూతిని దెల్పుచున్నాము.

స్పానిష్ యుద్ధం.

స్పైన్ యుద్ధం రోజు రోజుకూ ఒక గుణపాఠం నేర్పుచున్నది. స్పానిష్ ప్రజలు, ఫ్రాంకో, ఇటలీ, జర్మనీ దేశాల ప్రోద్భలంతో ఎన్ని అమానుష కృత్యాలు గావించినా — స్త్రీ శిశువులపైన బాంబుల గురిపించుచున్నా — తమ శక్తి కొంచెమూ పోలేదని తేలిపోయింది. ఇంతేకాదు, విద్రోహుల దండయాత్ర అసంపూర్ణమైన కొలదీ, దోపిడిగాండ్ర లోనే మనస్పర్థలు కూడ హెచ్చుచున్నాయి.

ఇటలీ ఇంగ్లండులు సంధి జేసికొన్నాయి. సంధి షరతులలో స్పైన్ సమస్య ఒకటి. కాని ఈ షరతును ఫ్రాంకో గమనించినట్లు లేదు. తనకు ఇటలీకి సహాయం గావించుతున్నది. స్పైన్‌కు క్రొత్త సైన్యాల పంపననీ, అందరితోపాటు తానూ వలంటీర్లను వెనక్కు మరల్చుతానని, ముస్సోలినీ బ్రిటన్‌కు వాగ్దానం ఇచ్చాడు. మధ్య ధరా సముద్రతీరాన స్వీయ క్షేమాన్ని ఆశించి ఇంగ్లండుతో సంధికి దిగింది ఇటలీ. ఈనాడు విద్రోహి ఫ్రాంకో బ్రిటిష్ నావలను బాంబులవైచి ముంచివైచాడు. ఇందువల్ల బ్రిటను, ఇటలీలకు మనస్పర్థలు కల్గవచ్చు. కాని బ్రిటన్ లొంగుబాటు తత్వంచేత బహుశా తప్పిపోవచ్చు. ఏమైనా స్పర్థలు కల్గించే పనులు చేస్తున్నాడు ఫ్రాంకో బ్రిటన్ ప్రాస్సులు మామూలుగానే అసమ్మతులు తెలియజేశారు. అయితే ఈసారి బ్రిటన్ పూర్వంవలె అసమ్మతి చూపడంతో ఆగరాదని దేశంలో కల్లోలం బయలుదేరింది. ఫాసిస్టు డిక్టేటర్లకు లొంగిపోతున్నాడని ఛాంబర్లేనును లాయడ్ జార్జి వంటి వారు కూడ అధిక్షేపిస్తున్నారు.

లండన్‌లో జరుగుచున్న బై-ఎలక్షనులో లిబరల్ అభ్యర్థిని నిలబెట్టకుండా, కార్మిక అభ్యర్థిని బలపరుస్తూ లాయడ్ జార్జి ఇచ్చిన ఉపన్యాసం బ్రిటన్ పరిస్థితులను తెలియపరుస్తుంది.

"మనం (బ్రిటన్) ఎపుడూ లొంగిపోతున్నాము. మంచూరియాను జపాన్ మింగుచున్నపుడు, "మనం అడ్డటీ కాగలేం" అని అన్నాం. మనం జాతి సమితిని అగ్గనైజు చేశాం. అమెరికా మన వెనుకటున్నది. ఒక గుండు పేల్చకుండా దాన్ని ఆపగలిగేవాళ్లం. కాని మనం వణకిపోయాం— ఆరోజునుండి జాతిసమతి పోయింది."

"ఇలాగే అబిసీనియా కూడ .... అబిసీనియా ఇంకా వశం కాలేదంటే అది మన వల్లకాదు. అబిసీనియా ప్రజల స్వాతంత్ర్య కాంక్ష .... ఇదివరకు ముసోలినీ ఆస్ట్రియాతో సంధి గావించాడు. కాని తన మిత్రుడు హిట్లర్ ఆక్రమించగానే మెదలక కూర్చొన్నాడు. ఈనాడు మన మైత్రి అంతే....

బ్రిటీష్ నావలు ముంచబడుతున్నాయి స్పైన్‌లో. నావికులు చనిపోతున్నారు. కాని మనమేం చేస్తున్నాం? "తన గూడును పాడు చేస్తుంటే, భయపడ్డ పక్షి పారిపోయినట్లు" మనం అసమ్మతులు పంపుతున్నాం. కాని మనం ఇటలీ జర్మనులకు అసమ్మతిని పంపుతున్నామా! లేదు. లేదు. వారికి మనం భయపడ్డాం!!

మనం ప్రతిసారీ పంపించే అసమ్మతులకు ప్రపంచం నవ్వుతున్నది. ఇటలీ గేలిచేస్తున్నది! జర్మనీ తాటాకుల గట్టుచున్నది!! అమెరికా కూడా...."

నేటి ప్రపంచం

ఇలా వాపోయాడు లాయడ్‌జార్జి, లాయడ్ జార్జి తన సామ్రాజ్యం పోతున్నదనీ, ఇటలీ జర్మనీలకు లొంగి పోతున్నదనీ చింతగాని స్పైన్‌పైన దయయా? ఏది ఎలా ఉన్నా, ఇలాంటి లిబరలు పక్షంవారి అసంతృప్తిని కూడా ఉపయోగించుకొని, బ్రిటన్‌లో పీపుల్సు ఫ్రంటు ఉద్యమాన్ని బలపరచి యుండవలసియుంది. కాని కమ్యూనిస్టులు ఎంత ప్రయత్నించినా, ట్రాట్స్కీ పక్షం వాళ్లవలన, ఇండిపెండెంటు లేబర్ పార్టీవలన కుదరలేదు. నిజంగా ఈ ఉద్యమమే బలపడి ఉంటే స్పైన్‌కు ఇంతగతి పట్టేదికాదు.

జకోస్లావేకియా.

ఒక మహా యుద్ధం తప్పిపోయిందని అందరూ తలచారు. కాని జర్మనీ, జకోస్లోవేకియాల ఘర్షణ అంతం కాలేదు. జకోస్లోవేకియా ప్రధాని హోడ్జాకును, సూడెటన్ జర్మనుల ప్రతినిధి హెన్‌లిన్‌కు సంభాషణలు జరిగాయి. జర్మనుల కోర్కెలు కొన్ని సూచించారు. అందులో ముఖ్యమైన రక్షణలకు జకోస్లోవేకియా అంగీకరించినా, ఈక్రింది కోర్కెలు గొంతెమ్మ కోర్కెలుగా ఉన్నాయి.

(1) జర్మనీ అల్ప సంఖ్యాకులను ప్రత్యేక వ్యక్తిత్వం గల సంస్థగా గుర్తించుట.

(2) జర్మనీ అల్ప సంఖ్యాకుల ప్రదేశాన్ని, జర్మనుల అధికారంలో ఉంచుట.

(3) జర్మనీ రాజకీయ సూత్రాలు, జాతీయత అంగీకరించడం.

దీనివల్ల ప్రత్యేకంగా జర్మనీకి లొంగినట్లే అవుతుంది. కాబట్టి ఇవి కొంచెం ఆలోచింపదగిన కోర్కెలే. దీనికి జకోస్లోవేకియా ఒప్పుకోదు గదా!

ఇక జక్ ఎన్నికలు కూడ ఘర్షణ ఏమాత్రం తగ్గించలేదు. అటు జర్మను లున్నచోట హెన్‌లిన్ పార్టీ జయించింది. తక్కినచోట్ల ప్రభుత్వము విజయంగాంచింది. కాని ప్రభుత్వ ప్రకటన చూస్తే దామాషా ప్రకారం జర్మనుల కిదివరకు కంటె ఎక్కువ ఏమీ రాలేదని, ప్రభుత్వం మాత్రం అద్భుతంగా విజయం పొందినదని తెలుస్తున్నది.

స్లోవేకియాలో కూడ హ్లింకా పార్టీ (అటానమిస్టు) కూడా ఓడిపోయింది. ఇక అటానమిస్టులతో చిన్న చిన్న పోరాటాలకు దిగిన కమ్యూనిస్టులకు కూడ పెద్ద విజయం కలుగలేదు. అయినా వీరు ప్రస్తుతం జక్ ప్రభుత్వాన్ని సమర్థిస్తారు.

ఒక ప్రక్క తమకు దేశమంతా వెనకున్నదని ప్రభుత్వమూ, జర్మనులంతా తమ వైపున ఉన్నారని సూడటిన్ ప్రతినిధులూ గర్వపడుతుంటే రాయబారాలు సఫలమౌతాయా?

మళ్ళా హోడ్జా-హెన్‌లిన్ సంభాషణలు యథావిధిగా సాగుతవి. కాని ఫలితం....

చైనా జపాన్ యుద్ధం

గొరిల్లా యుద్ధాలవల్ల జపానుకు చీకాకు వృద్ధి అయినకొలదీ, మారణ సాధనాలను వృద్ధిచేసింది జపాను. చైనాలో ఫాసిస్టుల వలెనే జపాను కూడ బాంబుల వర్షం కురిపించ సాగింది. అయితే వీటికి చైనా వారు లెక్క చేయడం లేదు. కాని చైనా ఇకముందు గొరిల్లా పద్ధతు లవలంబించి పోరాడుతుందని జంగ్-కై-షెక్ ప్రకటించాడు. అందుకోసరం లోపలి భాగాలకు పోతున్నారు చైనా సైనికులు.

జపాను ఇదివరకు ఆక్రమించుకొన్న భాగాలలో స్థిరంగా కాలుపెట్టలేక పోతున్నది. ఏచాటుమాటుగానో వచ్చి జపాను సైనికుల హత మారుస్తున్నారు చైనావారు. అందుచేత దాదాపు సంవత్సరం కావచ్చినా ఈ యుద్ధం వలన జపాను పొందిన లాభం ఏమీ లేదనే చెప్పాలి.

నిన్న మొన్నటి వార్తలనుబట్టి, జపాను ఒక్క విమాన బలంతోనే గాక, నౌకాయుద్ధం కూడ సాగింప దలచింది. యాంగెట్సీ నుండి హాంకో ప్రయాణం సాగించారు. విదేశ యుద్ధ నౌకలను వుహూ నుండి 200 మైళ్ల దూరానికి పైపుకు మరల్చమని జపాను అడిగింది. కాని బ్రిటను అమెరికాలు, [illegible] మార్చడానికి వీలులేదన్నారు. యాంగెట్సీ నదికి [illegible] జపాను సైన్యాలు దిగాయి కాని చైనా సైన్యాలు ఎదుర్కొంటున్నాయి తీవ్రంగా.

పసుపునది వరదలు [illegible] కూడా జపాన్ దాడి ఆగింది. ఇలా చైనా జపాన్ యుద్ధం ఏమాత్రమూ తీవ్రత తగ్గకుండానే సాగుచున్నది. ఈనాటి పరిస్థితులనుబట్టి, యుద్ధం ఒక్కొక రోజు సాగినకొలదీ జపానుకే నష్టం. చీనాకు రష్యా రహస్య ఒడంబడిక గావించుకొని సహాయం గావించు చున్నదని జపాను గోల. మధ్య యూరప్‌లో నిమగ్నులైన జర్మనీ, ఇటలీలు, జపానుకు ఏమీ సహాయం గావించలేక పోతున్నాయి. ఇదే సమయమని రష్యా తన తూర్పు సరిహద్దుల్లో సైనిక బలాన్ని కట్టుదిట్టాలు గావించుతున్నది. దీనికి రెడ్ నెపోలియన్ అని ప్రసిద్ధిగాంచిన బ్లూషర్ కూడా నియుక్తుడయాడు. ఇతడే చైనాకు సహాయం గావించుతున్నాడని ప్రతీతి. జపాను బలహీనంగా ఈ రోజులలోనే దెబ్బ గొట్టాలని ఇతడు వాదించుచున్నట్లు విదేశ పత్రికలు వ్రాస్తున్నాయి. కాని ఇది రష్యా పాలసీకి విరుద్ధం. రష్యా ఎంతసేపూ శాంతినే వాంఛిస్తున్నది. అవసరం అయితే "శాంతి రక్షణకు" యుద్ధ సన్నాహమూ గావించు కొంటున్నది.

రష్యా సహాయంవల్ల, కమ్యూనిస్టు పద్ధతులకు లొంగి జంగ్-కై-షెక్ గొరిల్లా యుద్ధాలు గావిస్తూ — జపానును ఐక్య సంఘటనతో ఎదిరించుతూ - ఉండటంవల్ల చైనాకు మంచి భవిష్యత్తే ఉన్నది. యుద్ధం సాగినకొలదీ, జపాన్‌లో అసంతృప్తీ — ఆకలీ హెచ్చుతుంది. అపుడు తిరుగుబాటు కూడా జపాన్‌లో హెచ్చవచ్చు. అసంతృప్తి హెచ్చిన కొలదీ, మారణ యంత్రాలను వృద్ధిపరచి త్వరగా జయించాలనే ఆశతో అనేక క్రౌర్యాలకు కడంగుతారు. కాని మిలటరీ క్రూరత్వాన్నీ-ఫాసిస్టు రాక్షసత్వాన్నీ ఎదుర్కొనే ప్రజా విప్లవశక్తి, ఐక్యత, జాతీయ ఉద్రేకత హెచ్చుతున్న దన్నమాట మరచిపోరాదు.

నోటీసు.

కాం. సో. పార్టీ ఆఫీసు
బెజవాడ 11-6-38.

ఆంధ్రరాష్ట్రమున నేడు సోషలిష్టులను అనేక సమస్యలు ఎదుర్కొనుచున్నవి. ఒకవైపు కాంగ్రెసు మితవాద నాయకులు సోషలిస్టులను కాంగ్రెసు కమిటీనుండి తొలగించడానికి చేయు తీవ్రప్రయత్నాలు, మరియొకవైపు జమీందార్ల దుండగాలవలన రానురాను దుర్భరమగుతూ ఉన్న రైతులస్థితి, దానిమూలంగా బయలుదేరబోతూ ఉన్న రైతు పోరాటాలు, రాష్ట్రమందంతటా వ్యాపిస్తూవున్న స్త్రీ, యువజనోద్యమాలు, కార్మిక సమ్మెలు, ఫెడరేషనును దేశానికి అంటగట్టడానికి బ్రిటిషు ప్రభుత్వపు విశ్వప్రయత్నాలు, ప్రపంచమును ఆవహించిన యుద్ధమేఘాలు. ఈ పరిస్థితులలో పనిని ఏవిధంగా సాగించాలో నిర్ణయించడానికి ఆం. కాం. సో. పార్టీ కార్యనిర్వాహక సభ్యులయొక్కయు, వివిధ జిల్లా పార్టీలనుండి ఆహ్వానింపబడిన కొలదిమంది పార్టీ సభ్యులయొక్కయు సమావేశము ఈనెల 23వ తారీఖు ఉదయము 8 గంటలనుండి బెజవాడలో సమావేశమగును. ఒక వారము రోజులు వివిధ విషయములను గూర్చి చర్చించి నిర్ణయించడమే గాక పార్టీ పనిని ఏవిధంగా సాగించాలో తెలియజేయు శిక్షణను కూడ వీరికి ఇవ్వబడును.

పు. సుందరయ్య,
ఆం. కాం. సో. పార్టీ కార్యదర్శి.

* * * *

బళ్ళపై అక్రమ వసూళ్లు.

[illegible] ప్రక్కల గ్రామాలనుండి బెజవాడకు [illegible] బెజవాడ గుండా పై ఊళ్ళకు పోవునట్టి గాని [illegible] బెజవాడ మార్కెటు కంట్రాక్టర్లు అక్రమంగా [illegible] నుండి దౌర్జన్యంగా [illegible] చేస్తున్నారు. కొన్ని కేసులు పట్టుకొనబడిన [illegible] పశ్చిమ కృష్ణా రాజకీయ మహాసభ అక్రమ వసూళ్ళను ఖండించుచూ తీర్మానించి యున్నది. దీనిని గూర్చి అసెంబ్లీ మెంబరగు కాట్రగడ్డ [illegible] నారాయణరావుగారు జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు వ్రాయగా వారి వద్దనుండి ఈ క్రింది జవాబు వచ్చెను.

"ఈ విషయములో తగిన చర్య గైకొనబడెను. ఈ అక్రమ వసూళ్ళను ఆపవలసిన విగా కంట్రాక్టరుకు ఆర్డర్లు పంపుచున్నట్లుగా బెజవాడ మునిసిపలు కమీషనరుకు తెలియబర్చినాడు."

ప్రజలీ విషయమును గుర్తించి ఇక ముందు అక్రమంగా పన్నులు వసూలు చేయుట కెవరైననూ ప్రయత్నించినచో ఆ విషయమును వెంటనే పోలీసు స్టేషనుకుగాని, బెజవాడలో కాంగ్రెసు సంఘానికిగాని, రైతు సంఘానికి గాని తెలియ పర్చవలెను.

పృధ్వీసింగ్ ఆత్మకధ

(5 వ పేజీ తరువాయి)

ఇచట నేను రష్యానుండి పారిపోయివచ్చిన దాని గురించి కొంత చెబుతాను.

రష్యా ప్రవాసితుల గతి

1917 విప్లవం నాటినుండి, బ్రిటిషు సామ్రాజ్యవాదులు, సోవియట్ రష్యాలోని ముస్లిమ్ ప్రజలలో తిరుగుబాటు తెస్తానికి ప్రయత్నించారు. ఇండియానుండి అఫ్గనిస్థానమునుండి ముల్లాలకు డబ్బిచ్చి ముస్లిమ్ ప్రజల మతోద్రేకాన్ని రెచ్చగొట్టుటకు పంపారు. అమాయకులైన ప్రజలు వేలకొలది తమదేశాన్ని (సోవియట్ తుర్కిస్థానం) వదలి సరిహద్దుననున్న-ఇస్లామ్ ప్రభుత్వమున్న-అఫ్గన్ దేశము వచ్చారు. మతపిచ్చితో వచ్చిన అమాయకులు ఒకచోటి నుండి మరోచోటికి తలదాచుకొనుచోటు కానరాక తిరుగుచుంటారు, తొందరపడి తమదేశాన్ని వదలి వచ్చినందుకు విచారపడుతూ తమ రాకకు కారకులైన ముల్లాలను శపిస్తారు. తాము తెచ్చుకొన్నడబ్బు అయిపోవుటతోనే వారు సోవియట్ యూనియన్‌లోకి మరలేవారు. కర్కశమైన ఆ కొండల దేశంలో వారికి తావు లేదు.

రష్యన్ ప్రవాసితులలో తెల్లవారిస్థితి ఇంకా దుర్భరము. మమ్ము కలసికొన్నవారు ఇస్లామ్ దేశం తమకిచ్చిన భీకరమైన స్వాగతాన్ని గురించి చెప్పారు. మహమ్మదీయ మతానికి విరోధులుగా [illegible] అఫ్గన్ ప్రభుత్వం ఒక [illegible] తెల్లరష్యన్ ప్రవాసితులను [illegible] క్రింద [illegible] వైపు తరిమి వెయ్యాలన్నారు. వారివద్ద [illegible] లక్షేపం జరుగుతుంది. [illegible] ంటిపై దుస్తులు సైతం అంతికొరకు అమ్ముకోవాలి. చివరకు పోలీసుల వెంటకొట్టుకొని బజారులలో బిచ్చమెత్తాలి.

హృదయ విదారకమగు దృశ్యం

ఒకరోజున ఫైజాబాద్ జైలులోవుండగా మేము భీతిగొల్పే దృశ్యం ఒకటి చూచాము. 20 మంది తెల్లరష్యనులను పామీర్ పీఠభూమికి తరిమివేయాలని ఆర్డరయింది. అపుడు వారిలో ఒక యువతి ప్రసవవేదన పడుతూంది. బిడ్డ పుట్టిన వెంటనే ఆమె లేచి రోడ్డువెంట బయలుదేరునట్లు చేశారు. రక్తం యింకా ప్రవహిస్తూనేవుంది: ఆమె దుస్తులన్నీ తడిసిపోతున్నాయి. అస్థితిలో ప్రయాణం. అబ్బ! ఘోరం.....

సామ్రాజ్యవాదం తమ తొత్తులను ఏజెంట్లను ఇలా ఉపయోగించు కొంటుంది. తమకిక పనికిరారని అనుకొనుటతోడనే సామ్రాజ్యవాదం వారిని పెంటకుప్పలోకి తోసివేస్తుంది. ఈ రష్యన్లను తిరుగుబాటుకు ప్రోత్సహించిన సామ్రాజ్యవాదులు. వీరికి అఫ్గన్ ప్రభుత్వం వీరిని ఆహ్వానించి మంచి ఉద్యోగాలిస్తుందని నచ్చచెప్పారు. వీరిచే మానవజాతికి సోషలిస్టు సమాజానికి విరుద్ధముగా ఘోరమైన నేరాలు చేయించారు.

బ్రతుకు జీవుడా!

మమ్ములను స్వేచ్ఛగా "కాబూలు" వెళ్లి విదేశాంగ మంత్రితో మానంగతి చెప్పుకోడానికి అనుమతిచ్చారు. పదిరోజులు కాబూలు వెళ్ళడానికి, 10 రోజులు జవాబుకు మొత్తం 20 రోజులు అవకాశం యిచ్చారు, "ఫైజాబాద్" గవర్నరు. 20 రోజుల్లో గవర్నరుకు సంతృప్తికరమైన జవాబు రాకపోయిన మమ్ములను తిరిగి అరెస్టుచేస్తారు. కాలం మాకు కావలసినంతకంటే ఎక్కువే. కాని గురుముఖ్‌సింగ్‌ను గుర్తిస్తారేమో అను భయముంది.

మేమిద్దరము గుర్రాలమీద వెళ్ళుతున్నాము. కాని గుర్రాలు అలసిపోయి ఆ ఎగుడు దిగుడు మార్గాన ప్రయాణంచేసే స్థితిలోలేవు. అయినా మేము కాబూలు 5 రోజుల్లో చేరగలిగాము. గుర్రాలను వదలివేసి ఇద్దరు త్రోవ చూపువారి సాయంతో భారత సరిహద్దు వైపుకు ఎవరూ నడువని చుట్టుమార్గానబయలుదేరాము. మూడవనాటి రాత్రి కాపలా సైనికుడు మమ్ము అపుచేసారు. రాత్రిపూట అంతా నిదురించుచుండగా మేము చల్లగా తప్పించుకొన్నాము. వరుసగా 48 గంటలు ఆహారమేమీ లేకుండా కర్కశమైన అపర్వత ప్రాంతాల ప్రయాణం చేసాము.

తిరిగి అరస్టు

అదృష్టం ఎపుడు బ్రద్దలవుతుందో ఎవరికి తెలుసు. అందుబాటులోకి వచ్చినటులే వుండి అదృశ్యమవుతుంది. దేనికొరకు రాత్రింబవళ్లు ప్రయాణంచేసి యిచ్చుకొచ్చామో ఆ మాతృదేశం చేరడానికి రెండుగంటల ప్రయాణంలో మాత్రమున్నపుడు. సరిహద్దు పోలీసులు [illegible] కస్తా [illegible] మ్ము [illegible] రారు. [illegible] టికి మేము [illegible] అఫ్గన్ [illegible] యిలు మా సామానంతా కాజేసారు. దగ్గరగా వున్న ఉద్యోగి వద్దకు తీసుకువెళ్లారు.

సిపాయిలు మావద్దతీసికొన్న డబ్బు సామాన్లు లెఖ్ఖలో చేర్పించలేదు. మేమెవరమో తెలిసిన బ్రిటిషువారికి అప్పచెబుతారని మేము ఎరుక వరచుకోలేదు. 60 మైళ్లదూరాన కులాసాగా కాలక్షేపంచేస్తున్న సరిహద్దు ఉద్యోగివద్దకు పంపడానికి నిర్ణయించారు. ఇంతదూరమూ మమ్ము నడిపించారు. అచట చేరిన తరువాత బరువైన సంకెళ్లతో బయిడుచేసారు.

అఫ్గన్ జయిల్లో

ఆ జయిల్లో ఖాళీలేదు. మము బలవంతాన లోనికి తోశారు. పైజామా, చొక్కా, తలగుడ్డ తప్ప మావద్ద యేమీసామాను లేదు. ఆజయిలు ఒక చీకటి కొంప. ఒక దైవభక్తిగల మహమ్మదీయుడు కనికరించి కొంత జాగానిచ్చాడు. మేము చతికిలబడ్డాము: లేనిచో ఆరాత్రల్లా ఆ బరువైన సంకెళ్ళతో నిలుచునే వుండాలసివచ్చేది.

మావద్ద డబ్బులేదు. అందుచే పోలీసు ఎస్కార్టు క్రింద బజారుల్లో బిచ్చమెత్తుకోవాలి. కామ్రేడ్ గురుముఖ్‌సింగ్ ఎవరైనా గుర్తిస్తారేమోనని బయటకే వెళ్ళగూడదు. నేను ఎవరితోనైనా పరిచయం చేసుకోవచ్చునని వెళ్ళాను. మరుసటి రోజు మేము బిచ్చమెత్తకోడానికి నిరాకరించాము. కొందరు పవిత్రమైన మహమ్మదీయులు దయతో మాకు ఆహారం యిచ్చారు. నాల్గవరోజున మేమెవరమో తెలియచేస్తూ ఒకస్టేట్‌మెంటు యిచ్చాము. వెంటనే టెలిఫోన్లపై వార్తలు పోసాగాయి, రాసాగాయి. ఆ రోజునే మమ్ములను కోటలోనికి మార్చారు అర్ధరాత్రివేళ మమ్ము విడదీసారు. మిలిటరీ గార్డు మమ్ముతీసుకొని పోతూంది. మాజీవితాలకు చరమదశ అనుకొన్నాం. నిలబెట్టి కాల్చివేస్తారనుకొని సిద్ధమయ్యాం. చీకటిగావుంది: మేం ఎచటికి పోతున్నామో కోటతలుపులు చూచువరకు తెలియదు. మమ్ములను రెండు వేర్వేరు మట్టిగదుల్లో పెట్టారు. ఎవరూ మాదరి చేరరాదు. రెండు రోజులవరకూ మాకేమీ తిండే లేదు. జైలరుకు మమ్ము జాగ్రత్తగా వుంచమనేగాని, ప్రాణాలతో కాపాడమని హుకుం రాలేదు. 3వ రోజు కాబూలునుండి మమ్ము విదేశీయులుగా జూచి వారికిచ్చే అలవెన్సు యివ్వమని హుకుంవచ్చింది. ఒంటరిగా ఖైదు చేయబడిన ఆరోజుల్లో అశనిరాశలలోబడి భౌతికంగాను మానసికంగాను ఎంతో బాధ పడ్డాము.

కాబూల్

40 రోజులు ఖైదు తర్వాత 1933 సెప్టెంబరులో ప్రధానమంత్రి ఉత్తరువు ప్రకారం కాబూలు జైలుకు మార్చడానికి ఒక మిలిటరీ ఆఫీసరు గార్డుతోసహా మామాఖేల్ జైలుకు వచ్చారు. మమ్ము 16గురు సైనికులతో లారీపై తీసుకువెళ్ళారు. లారీ కాబూల్ నగర గేటు దగ్గర ఆపారు. సోల్జర్లంతా దిగి 40 గజాల దూరంలో గుమికూడారు. మేము ఆఖరి నిమిషమనుకొన్నాము! మృత్యువు .... కాని మళ్లా మా అంచనా తప్పింది. ఆర్డరు సోల్జర్లు వచ్చి లారీ ఎక్కారు. లారీ కాబూలు సెంట్రల్ జయిల్‌కు తీసుకు వెళ్లింది.

సెంట్రల్ జయిల్‌కు వెళ్లటతోడనే కామ్రేడ్ గురుముఖ్‌సింగ్ "ప్రాణాలతో పూడ్చిపెడుతున్నార"న్నాడు. ఆ జయిలులో మాకిచ్చిన ఆదరణ మేము ప్రాణాలతో బయట పడమనే నమ్మిక కలుగజేసింది. జైలు సూపరెండెంటు (వట్టణ మేజిస్ట్రేటు) మాకొరకు కాచుకొనివున్నాడు. మేము అచటికి చేరగానే జైలు ఉద్యోగులందరిని పిలచి "ఏ ఖైదీ అయినా యీఅఫ్గన్ శతృవుల కలసికొంటే కొరడా దెబ్బలు శిక్ష అనీ. వీరు యితరులతో కలసిన వీరికి దేహశుద్ధి" అనీ ప్రకటించారు. తరువాత మమ్ము ఒక కొట్లో పెట్టారు.

బ్రిటిష్ రాయబారిపై కాల్పు

తర్వాత నాల్గురోజులకు బ్రిటిషు సామ్రాజ్యపు ప్రతిష్టకు తీరని దెబ్బతగిలింది. ఒక అఫ్గన్ యువకుడు బ్రిటిష్ రాయబారి కార్యాలయంపై తుపాకి పేల్చాడు. తరువాత తన స్టేటుమెంటులో బ్రిటిష్‌వారిపైన, బ్రిటిష్ సామ్రాజ్యపు యేజెంటయిన నాదిర్‌ఖాన్‌పైన ద్వేషం వెళ్లగ్రక్కాడు. బ్రిటిషువారు వెంటనే మాకూ యీకాల్పులకు ముడిపెట్టారు: అఫ్గన్ ప్రభుత్వంపై ఒత్తిడిచే మొదలిడారు. బ్రిటిషువారు సూచించిన కఠినచర్య లవలంబించడానికి అఫ్గన్ ప్రభుత్వం అంగీకరించిన తర్వాత మమ్ములను బ్రిటిషు అధికారులకు స్వాధీనం చేయనక్కరలేదని నిర్ణయించారు. దానిబదులు మమ్ము జయిల్లో క్రమక్రమంగా హతమార్చడానికి నిర్ణయించారు. అఫ్గన్ ప్రభుత్వం తన మాట్లనకారమే నడిపించింది. భారత విప్లవకారులకు ఆఫ్గన్ రాజ్యంలో దయ జూపబడదని రుజువైనది. అప్పటినుండి మాకు వైద్యసహాయం, అఫ్గన్ దేశంలోని లేక ఇండియాలోని మిత్రులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకొను హక్కు, రాజుగారికి లేక మంత్రికి లేక జైలు సూపరింటెంటుకు సైతం అప్పీలు చేసికొనే హక్కు నిరాకరించబడింది. జైలు సూపరింటెంటు బ్రిటిషు అధికారులకు పైఉద్యోగులకు మమ్ము "వాయు ప్రసారం గాని వెలుతురు ధ్వనిగాని చేరనిచోట" జాగ్రత్త చేసానని తెలియజేసాడు. భారతీయ విప్లవకారులిద్దరు కాబూల్ సెంట్రల్ జైలులో కృంగి కృశించి పోతున్నారని ప్రపంచానికి తెలియరాదు...

వచ్చే సంచికలో

పృథ్వీసింగు ఆత్మకథ

రెండవ భాగము

? ? ?

చదివి చూడండి

ఆర్థిక రాజకీయ వేసంగి పాఠశాల

మంతెన వారి పాలెం

5-4-38 తేదీ నుండి 7-6-38 తేదీ వరకు

జమా ఖర్చుల పట్టీ

జమలు

	రు. అ. పై.
చందా వసూళ్లు	1320-4-0
విద్యార్థి వేతనములు	1912-0-6
అతిధుల వల్ల	10-0-0
రూళ్ల పుస్తకముల వల్ల	20-0-0
అప్పులు (తీసుకొన్నవి)	603-3-6
మిగిలిన వస్తువులు అమ్మకం (గెడలతో)	202-0-0
	4067-8-0

ఖర్చులు

	రు. అ. పై.
స్టేషనరీ	112-9-6
వంటశాల	2445-13-9
లెక్చరర్సుకు నాయకులకు	507-4-6
బాడుగలు	48-8-0
పందిళ్ళకు (గెడలు ఆకుతో)	150-4-0
నౌకర్లకు	40-8-0
నీటి సప్లయి	62-4-0
ప్రయాణపు ఖర్చులు (కారు అద్దెతో)	395-15-9
పోస్టలు (టెలిగ్రాం)	44-9-3
అచ్చు ఖర్చులు	73-4-0
కూలీలకు	31-0-0
లైటింగుకు	96-7-0
సాదరు	1-11-0
కొత్తపట్నం అ. రా. వే. పాఠశాల దాకికి	15-0-0
పత్రికలకు	41-5-0
వెరసి	4066-6-9
నిల్వ	1-1-3
	4067-8-0

షరా:—అప్పులు 603-3-6 కు కొన్ని వాగ్దానములున్నవి. కొంత వసూలుచేసి తీర్చవలెను. యిందును గురించిన లెక్క తరువాత ప్రకటింతును:—

అ. కామేశ్వరరావు,
ఆర్గనైజరు.
మంతెనవారి పాలెం 10-6-38.

డిసిప్లినరీ గాలి దుమారం

రాష్ట్రమంతటా నిరసనము

అంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యవర్గమువారు శ్రీ అల్లూరి సత్యనారాయణ, గారపాటి సత్యనారాయణ, కొల్లిపర వెంకటసుబ్బయ్య, కానూరి బలరామయ్య గారలపై తీసికొన్న డిసిప్లినరీ చర్యలు ఆంధ్ర పత్రికలో చూచుటతోనే నిజమైన దేశభక్తులకు కాంగ్రెసులో తావు లేకుండ బోవుచున్నదేమో యని సందేహము కలిగినది.

స్వార్ధ మింతయులేక దేశము కొరకు అనేక కష్టము లనుభవించి లాఠీ చార్జీలకు గురియై జెయిలు బాధల ననుభవించి అహోరాత్రులు దేశ స్వాతంత్రమే పరమావధిగా సేవజేయు యువకులను కాంగ్రెసు నుండి వెలియంటే యెవరి హృదయము చలించకుండ గలదు? అయితే డిసిప్లిన్ అవసరము లేదని కాదు మా యుద్దేశ్యము. ప్రతి సంస్థకు డిసిప్లిన్ అవసరమే. డిసిప్లిన్ లేనిది యేసంస్థయు నడువదు. అందు కాంగ్రెసు వంటి మహాసంస్థకు డిసిప్లిన్ అత్యంతావసరము. డిసిప్లిన్ చర్యలు కాంగ్రెసు ప్రణాళికకు విరుద్ధముగా నడచు నప్పుడు, కాంగ్రెసు డబ్బు హరించు నప్పుడు, కాంగ్రెసు ప్రతిష్టకు భంగము కలుగజేసినపుడు గాని ఒకా నొకరిని దూషించినారని, పరుషముగా మాట్లాడినారని, వ్యక్తుల సగౌరవపరచినారని క్రమశిక్షలు తీసికొని రెండేసి సంవత్సరములు కాంగ్రెసు నుండి వెడలగొట్టడము మిక్కిలి అన్యాయము. ఈ విధమైన దోషములను క్రమశిక్షలన్నచో యిక వ్రాయ నదేమి.

ముఖ్యముగా యువకులు, బహు సున్నిత హృదయులు. అక్రమము లేమాత్రము సహించ లేనివారు. అన్యాయమని రముకు లోస్తే ఎంతటి మహా నాయకుడైనను ముఖమెదుట విమర్శించే స్వభావము. విమర్శించినారని, దూషించినారని యువకుల నందరిని యీ విధముగా కాంగ్రెసు నుంచి వెడల నడిపితే కాంగ్రెసు బలహీనమై పోతుందిగాని బలపడదని గట్టిగా చెప్పవచ్చును. శ్రీ అల్లూరి సత్యనారాయణగారు గత సంవత్సరము పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులుగా యుండి జిల్లా ప్రజల గౌరవమును చూరగొనినవారు, ఇప్పుడు అఖిల భారత కాంగ్రెసు సంఘ సభ్యుడు. ఇట్టి వారు రాష్ట్ర కాంగ్రెసు సంఘ అధ్యక్ష, కార్యదర్శులను మరికొందరు కార్యనిర్వాహక సభ్యులను అగౌరవపరచినారని కేసు పెట్టి సత్యనారాయణగారి ఎదురువాదమునైన వినకయే కేసు పెట్టిన వారే రెండు సంవత్సరములు కాంగ్రెసులో యుండకూడదని తీర్పు చెప్పడము మిక్కిలి అన్యాయము. పెద్దలు యీ విధమున చేయదలచుకుంటే యిక అడ్డమేముంటుంది! ముద్దయిలందరు కాంగ్రెసులో ఏదో యొక్క బాధ్యత కల్గిన పదవియందుండి సేవజేసిన వారు. అటువంటి వారిని సక్రమమయిన విచారణ లేకుండా శిక్షించడము చాల అన్యాయము. రాష్ట్ర కాంగ్రెసు నియమావళి 12 వ సూత్రం అ 6వనిబంధన యిట్లున్నది, "సంబంధించిన వ్యక్తికి లేక కమిటీకి తాము చెప్పుకొన వలసినది చెప్పుకొన్ని కార్య సంఘం చేసిన ఆలోచనను సమాధాన [illegible] పరచవలెనూ", శ్రీ సత్యనారాయణగారి సమాధానము ఇటీవల ప్రకటించబడిన వాదోపవాదాలు పరిశీలించి యింత దారుణమైన చర్య తీసికొనుట అక్రమమని అంగీకరించగలరు. "కాంగ్రెస్ వాదము వాయు" ఈ డిసిప్లినరీ చర్యలు మరొకసారి నిష్పక్ష పాతముగా విచారించుట విముక్తి ధర్మమై యున్నది.

ఇట్లు,

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘం

బెజవాడ
29-5-38

పేట బాపయ్య
ప్రెసిడెంటు,
కాకాని వెంకటరత్నం,
ప్రధాన కార్యదర్శి.

* * * *

అల్లూరి సత్యనారాయణ ప్రభృతులపై చర్య తీసికొనుటకు నిరసనము ఈ క్రింది వ్యక్తులు, సంఘాలూ, తెలియ పరచారు.

(1) గుంటూరు పుల్లారెడ్డిగారు, రాష్ట్ర కాంగ్రెసు సభ్యులు.

(2) ఆర్. యస్. విశ్వనాథ్‌గారు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు.

(3) భీమవరం శేషయ్యగారు, కొవ్వూరు తాలూకా రైతు సంఘాధ్యక్షులు.

(4) నారా శ్రీనివాసరావుగారు, పెదపాలెం.

(5) వి. శంకరయ్యగారు, కావ్యపర్తి, నెల్లూరు జిల్లా సోషలిస్టు పార్టీ.



కామ్రేడ్ కానూరి బలరామయ్య

కాంగ్రెసు సంఘాలు

(1) నర్సాపురం తాలూకా కాంగ్రెసు కార్య నిర్వాహక వర్గం.

(2) నర్సాపురం తాలూకా కాంగ్రెసు సాధారణ సభ్యులు.

(3) భీమవరం గ్రామ కాంగ్రెసు సంఘం.

(4) దంపూరు (నెల్లూరు జిల్లా) ,,

(5) మహాదేవ పట్టణం ,,

(6) జువ్వపాలెం } ప. గో. జిల్లా

(7) చించినాడ

(8) ఏనుగువాని లంక ,,

(9) ఈమని (గుంటూరు జిల్లా), ,,

(10) చినమల్లం ,,

(11) ఒంగోలు ,,

రైతు సంఘాలు

(1) ఇందుపూరు గ్రామ రైతు సంఘం.

(2) కొవ్వూరు తాలూకా రైతు సంఘం.

(3) ఈమని రైతు సంఘం.

(4) చినమల్లం రైతు సంఘం.

యువజన సంఘాలు

(1) గుంటూరు సిటీ యువజన సంఘం.

(2) పండిత విల్లూరు యువజన సంఘం.

సభలు

(1) పెనుమకూరు బహిరంగ సభ.

(2) వెంకటగిరి యువజన సంఘ అధిపత్యమున జరిగిన బహిరంగ సభ.

(3) తేలప్రోలు బహిరంగ సభ.

(4) యలమర్రు బహిరంగ సభ.

(5) బొన్నలగడ్డ రామలింగయ్యగారి అధిపత్యమున జరిగిన విశాఖమండల ద్వితీయ యువజన మహాసభ.


(6) భీమవరం నర్సాపురం తాలూకా రాజకీయ మహాసభలు.

సోషలిస్టు పార్టీలు—ఇతర సంఘాలు

(1) నరసాయపాలెం సోషలిస్టు పార్టీ.

(2) గుంటూరు సోషలిస్టు పార్టీ.

(3) నెల్లూరు జిల్లా సోషలిస్టు పార్టీ.



కామ్రేడ్ గారపాటి సత్యనారాయణ

(4) ఈమని వ్యవసాయ కూలీ సంఘం.

(5) కృష్ణా జిల్లా మహిళా సంఘ కార్యనిర్వాహక వర్గము.

కార్మిక సమస్యలు

(4 వ పేజీ తరువాయి)

(5) మిగిలిన రాష్ట్రాలుకూడ అంగీకరిస్తే రోజుకు 8 గంటలే పని. కాని వెంటనే రాత్రి పని మాత్రము 8 గంటలకు తగ్గించాలి.

(6) రాత్రి పనికి పగలు పనికన్న నూటికి 20 వంతులు ఎక్కువ జీతమివ్వాలి.

(7) 9 రోజులు సంవత్సరానికి జబ్బు పడినపుడు సెలవు.

(8) ప్రతి రిజిస్టర్డు యూనియనును గుర్తించాలి.

(9) వైద్య సహాయము, విద్య, గృహవసతులకు తగిన ఏర్పాటులు.

(10) కార్మిక తగాదాలను పరిష్కరించడానికి తగిన బోర్డు ఏర్పాటు చేయాలి.

అయితే మద్రాసులో చూళై మిల్లు పనివారల కష్టాలను విచారించడానికి ఒక కమిటీని ఏర్పరచారు. మొదట నుండీ ఈకమిటీ సభ్యుల విషయమై కార్మిక నాయకులు ఆక్షేపిస్తూనే వచ్చారు. మద్రాసు ప్రభుత్వము వీనిని లక్ష్యము చేయలేదు. ఈ కమిటీ చూళై మిల్లులు కార్మికుల లాభాల కోసం నడుప బడుతున్నట్లు రిపోర్టు వ్రాశారు: కార్మికులలో అసంతృప్తి ఎక్కువ అయింది. సమ్మెకు నోటీసిచ్చారు.

మద్రాసులో ఒక నెల రోజులకు పైగా సాగుతూవున్న అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ సమ్మెలోకూడ ప్రభుత్వమింత వరకు జోక్యము కలిగించుకోలేదు.

* * * *

చిట్టివలసలో గత 40 రోజులుగా సాగుతూ వచ్చిన సమ్మె యింకను ముగియలేదు. కార్మికులు చుట్టుప్రక్కల గ్రామాలలో సభలు జేస్తూ ప్రజల సానుభూతిని పొందుతూ ఉన్నారు. సంఘ కార్యదర్శి గణపతిరావు మద్రాసు మంత్రి వర్గం వద్దకు రాయబారము వెళ్లి తగాయిదా పరిష్కరించడానికి ఒక (ఆర్బిట్రేటరును) మధ్యవర్తిని నియమించాలనీ, వారి స్థల నిర్ణయానికి తాము బద్ధుల మయ్యేదమని తెలియజేశారు. పనివారి నందరినీ పనిలోకి తీసుకోడానికి గంటలు తగ్గిస్తే దానివలన వచ్చే జీతాలు తగ్గింపునకు కూడ ఒప్పుకుంటామని తెలియజేశారు. కార్మికులు ఎంత వెనక్కి పోతూ ఉంటే యజమానులంత బిగిస్తూ ఉన్నారు.

కార్మికులు 200 మంది చిట్టివలస నుండి బయలుదేరి విజయనగరము మీదుగ విశాఖపట్టణమునకు యాత్ర బయలుదేరారు. ప్రజలు వారి యెక్కువ సానుభూతిని తెలియజేస్తున్నారు.

* * * *

బీహారు రాష్ట్రములో జంషడ్పూరులో టాటా ఉక్కు పరిశ్రమాగారములో ఈ పనిచేసే వారు తమకు ఎక్కువ జీతాలు ఇవ్వనిదే సమ్మె జేస్తామని ప్రకటించారు. టాటా కంపెనీ వారు రాజీకి వచ్చి కార్మికుల జీతాలు ఎక్కువ జేశారు. అయితే అచ్చటి కార్మిక నాయకులు, అల్లరికి కారకులైన వారిని పంపించి వేయడానికి ఒప్పుకున్నారు. ఈ షరతు సోషలిస్టులకు, కమ్యూనిస్టులకు వర్తింపజేసి వారిని పంపించి వేయడానికి పూనుకుంటే కార్మికులలో తీవ్ర అశాంతికి కారణ మగునుందని వేరె చెప్పనవసరము లేదు.

* * * *

కాంగ్రెసు రాష్ట్రాలలో ఈ విధంగా కార్మిక పోరాటాలు మొత్తముమీద ముందుకు సాగుతున్నాయి. జయప్రదా లవుతున్నాయి. కాంగ్రెసును కలపుకొని ఐక్యపోరాటానికి కారణమవుతున్నాయి.

అయితే కాంగ్రెసేతర రాష్ట్రాలలో కార్మికుల పోరాటాలను బ్రిటిషు సామ్రాజ్యవాదులు తీవ్ర నిర్బంధాలతో ఎదుర్కొంటునే ఉన్నారు. బెంగాలులో బెంగాలు ఉక్కు కంపెనీ పనివారు, కుల్టీలో సమ్మె చేస్తూనే ఉన్నారు. పోలీసులు అరెస్టులు తీవ్రంగా సాగిస్తూ ఉన్నారు.

పంజాబులో నెలరోజులుగ సాగుతూ వచ్చిన అమృతసరు నేత పనివాండ్ర సమ్మె, వారి కష్టాలను విచారించడానికి యజమానుల తరఫున ముగ్గురు కార్మికుల తరఫున ముగ్గురు గల ఒక కమిటీని ఏర్పాటు చేసిన పిదప ముగిసింది.

రోజు రోజు వృద్ధి చెందుతూ ఉన్న ఈ సమ్మెలు 1929-30 సమ్మెల వలె రాబోవు జాతీయ పోరాటానికి సూచనలు. కాని అప్పటి వలె గాక నేడు కార్మికులు జాతీయ పోరాటములో పాల్గొంటూ బ్రిటిషు ప్రభుత్వాన్ని ఎదుర్కొనే శక్తులకు ముందు నడుస్తారు. ఈ పనికి వారిని తయారు చేసే బాధ్యత సోషలిస్టు లందరిపై ఉంది.

అఖిలభారత కాంగ్రెసు సోషలిష్టు పార్టీ

కార్య నిర్వాహక వర్గ సమావేశము.

సోనేపూరు (బీహారు)

తీర్మానములు.

పై కార్య నిర్వాహక వర్గము 25-5-38 వ తేదీని సోనేపూరులో సమావేశమై, అనేక రాజకీయ సమస్యలపై తీర్మానములు చేసినది.

రాజకీయ ఖైదీల విడుదల

ప్రత్యేకించి, ముఖ్యంగా, బెంగాలు, పంజాబు రాష్ట్రాల యందలి, రాజకీయ ఖైదీల విడుదలపై ప్రజలు ఆందోళన చేయవలెననియు; షోలాపూరులో రాజకీయ ఖైదీల విడుదల ఆందోళన సందర్భంలో 13 ఏసా, సంయుక్త రాష్ట్రములలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులను నేరమునకు ఋజువులేని, అరెస్టు చేయుట కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక యందలి ప్రధాన సూత్రములకు విరుద్ధము. కాబట్టి బొంబాయి, యు. పి. రాష్ట్రములందలి కాంగ్రెసు మంత్రులు వెంటనే వారిని విడుదల చేయవలెననియు, విశాఖపట్నం జైలులో ఒక రాజకీయ ఖైదీని కొరడా దెబ్బలు కొట్టుట మిగుల హేయమైన శిక్ష కాబట్టి, కాంగ్రెసు మంత్రులు యిట్టి అనాగరిక శిక్షలను రద్దు చేయవలెననియు కోరుచు కమిటీవారు తీర్మానించిరి.

కాన్పూరు మిల్లుల సమ్మె

కాన్పూరులో పలు రోజులనుండి సమ్మె చేయుచున్న 40,000 మంది బట్టల మిల్లు పనివారల పోరాటమును అభినందించుచూ, కార్మికుల విషయంలో ప్రభుత్వ విచారణ సంఘము వారు ప్రకటించిన సిఫార్సులను త్వరలో సంయుక్త రాష్ట్ర ప్రభుత్వము అమలు జరుపవలెనని ఒక తీర్మానమును; పెట్టుబడిదారుల ప్రహారవైఖరిని యెదిరించి కార్మికుల సమ్మెను పూర్తిగా బలపరచుచున్న నగర కాంగ్రెసు కమిటీకిని రాష్ట్ర కాంగ్రెసు కమిటీకిని అభినందనము తెలుపుచూ మరొక తీర్మానమును గావించబడెను. కాన్పూరు సమ్మెదారుల సహాయార్థమై ధనము వసూలుచేసి పంపవలెనని పార్టీశాఖలను హెచ్చరించుచూ కమిటీ తీర్మానించెను.

చీరాల కాల్పులు

"చీరాలలోని ఐ. యల్. టి. డి. పొగాకు కంపెనీ యందలి పనివారలపై తుపాకి కాల్పులను ఖండించుచు; అనధికార విచారణ సంఘమును నియమింపవలెనని ప్రజలు చేసిన ఆందోళనను చెవిని పెట్టి, ఒక సివిల్ సర్వీసు ఉద్యోగిని విచారణ జరుపవలెనని అనిన మదరాసు ప్రభుత్వ చర్య యెడల తమ అనంగీకారమును ప్రకటించుచు; పిమ్మట ఆ సివిల్ సర్వీసు ఉద్యోగి స్థానే హార్విల్ అను సివిలియన్ జడ్జిని నియమించినను, పరిస్థితులు మారలేదనియు, ఎందువల్ల ననగా, విచారణ జరుగుచున్న కాలంలో కార్మికులను అరెస్టు చేయుట, తుపాకులు కాల్చుటకు కారకులైన ఉద్యోగులు అజిల్లాలోనే ఉండుట, అందుమూలంగా కార్మికులు భయోత్పాతులగుట మొదలైన అక్రమములు జరిగెననియు, యీ కమిటీ వారభిప్రాయ పడుచున్నారు.

"[illegible] వ్రాసిన హార్విల్ రిపోర్టు సరియైనదేనని అంగీకరించిన మదరాసు ప్రభుత్వ చర్య యెడల యీ కమిటీవారు తమ అసంతృప్తిని తెలియ బరచుచున్నారు.

"ఈ కాల్పుల విషయంలో విచారణ చేయుటకై అనధికార విచారణ సంఘమును మదరాసు మంత్రివర్గమువారు నియమించునట్లును, యిక ముందు ప్రభుత్వోద్యోగుల చర్యలను విచారణ చేయు సందర్భములలో అనధికారులనే విచారణ కర్తలుగా నియమించునట్లును అ. భా. కాం. వర్కింగు కమిటీవారు చూడవలెనని యీ కమిటీవారు కోరుచున్నారు."

ఫెడరేషన్‌పై తీర్మానం.

"బుల్లాభాయి దేశాయిగారి స్టేట్‌మెంటును యీ కమిటీవారు చాల ఆందోళనతో చదివినారు. ఫెడరల్ విధానముతో కొన్ని మార్పులు చేసిన యెడల భారతీయుల కది అంగీకారము కావచ్చునను అర్థము ఆ స్టేట్‌మెంటులో కలదు.

"ఇట్టి అభిప్రాయములు వెల్లడి చేయుటకిది మొదటి పర్యాయము కాదనియు; కాబట్టి, వీటియెడల నిర్లక్ష్య భావమును చూపకూడదనియు; శాసనబద్ధ కార్యక్రమము వైపు దృష్టులు నిగుడించు ఒక విచారకరమైన విధానములో యిది ఒక భాగమనియు; విప్లవమార్గమును విడిచిపెట్టి, శాసన సభాందోళనలలోను, ఒడంబడికలలోను క్రొత్తరాజ్యాంగ విధానము యొక్క హద్దులను విశాలపరచుట కిదియొక ఎత్తు అనియు యీ కమిటీ వారభిప్రాయ పడుచున్నారు.

"ఈ క్రొత్త పోకడ మదరాసు, మధ్య పరగణాలు, బీహారు రాష్ట్ర శాసన సభలలో ఆమోదింపబడిన తీర్మానములలో కూడ కాన్పించుచున్నది. భారత ప్రజా ప్రతినిధులును బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధులును కలసి రాజ్యాంగ సమస్యను పరిష్కరింప కోరవలెననియు, యీలోగా ఫెడరల్ రాజ్యాంగ విధానముయొక్క స్థానే మరొక విధానమును యిరు పక్షముల వారును కలిసి నిర్ణయించుకొనవలెననియు ఆ తీర్మానములు కోరుచున్నవి.

"ఆర్థిక వ్యవహారములలోను, మిలిటరీ వ్యవహారములలోను బ్రిటిషు సామ్రాజ్యవాదుల నేటి అవసరములనుబట్టి చూచినచో, రేపో మాపో యుద్ధము వచ్చినప్పుడు ఇండియా సహాయము చేయకపోయినా తటస్థముగానైనా ఉండునట్లు చేయవలెను. ఈ కారణమువల్ల, పై తీర్మానముల యందలి వైఖరి సరికాదని హెచ్చరించుచు, ఫెడరేషన్ సమస్యను పరిష్కరించుటకు మార్గములను, ఒడంబడికలను వ్యతిరేకించవలసి యున్నది. బ్రిటిషు సామ్రాజ్య వాదులచే ఈయబడు ఫెడరల్ విధానము రాకుండ చేయుటకు మన దృఢ నిశ్చయమును తిరిగి ప్రకటించవలసి యున్నది.

"భారతదేశము యొక్క సంపూర్ణ స్వాతంత్ర్యమే ప్రధానసూత్రము గాగలిగి, విదేశీయుల జోక్యము లేకుండా, ప్రజలచే యెన్నుకొనబడు ప్రజా ప్రతినిధి పరిషత్తు తయారుచేసిన రాజ్యాంగ విధానముతప్ప భారతీయులకు ఆమోదకరము కాదని అనేకసార్లు కాంగ్రెసు మహాసభ స్పష్టముగా తెలియజేసి యుండెను. మరియు, కాంగ్రెసు ఇండియా చట్టమందలి ఫెడరల్ రాజ్యాంగమునకు సంబంధించిన భాగమును ఖండించుచు, కాంగ్రెసు మంత్రివర్గములు మాటిమాటికిని దాని నెదుర్కొన వలసినదిగా ఆదేశించి యుండెను. ఫెడరల్ విధానము యెడల కాంగ్రెసు సంపూర్ణమైన తిరస్కార భావమునే కలిగియుండునట్లు నిశ్చయించుకొనెను. కాబట్టి యీ సమస్యను గురించి బ్రిటిషు సామ్రాజ్యవాదులతో యిట్టి ఒడంబడిక చేసుకొన్నను, అది కాంగ్రెసు ఆదేశములకు ద్రోహము చేయుటే అగును.

"కాబట్టి, యీ కమిటీవారు పై సూచనలను పూర్తిగా వ్యతిరేకించుచు, బ్రిటిషు సామ్రాజ్యవాదులతో ఒడంబడికలు చేసుకొనుట మొదలైన ప్రమాదకరమైన శాసనానుకూల వైఖరి (Constitutionalism) ని తీవ్రముగా యెదుర్కొనవలెననియు, ఫెడరేషన్ ప్రతికూలాందోళనను ద్విగుణీకృతోత్సాహములో కొనసాగించవలెనని కాంగ్రెసు వాదులనందరిని హెచ్చరించుచున్నారు.

"ఇట్టి ప్రయత్నాలింకను తీవ్రముగ కొనసాగింప బడుచో, కాంగ్రెసు యందలి సామాన్య సభ్యులు ధైర్యముగా నిలబడి, కాంగ్రెసు సంస్థ ఏన విప్లవపంథాను విడిచిపెట్టకుండ కాపాడవలెననియు, బ్రిటిషు సామ్రాజ్య వాదులతో ఒడంబడికలకు దిగకుండ చూడవలెననియు యీ కమిటీవారు కోరుచున్నారు."

మైసూరు కాల్పులు

"విదురాశ్వత్థం అనే గ్రామంలో జాతీయ పతాకమును గౌరవించుటకుగాను సమావేశమైన వీరులపై పోలీసులు తుపాకులు కాల్చి, చిత్రవధ చేసినందులకు యీ కమిటీవారు తమ క్రోధభావమును తెలియపరచుచు, మృతినొందిన వారి కుటుంబములకు తమ్మ సానుభూతిని ప్రకటించుచు, మైసూరు ప్రభుత్వము యొక్క క్రూర నిర్బంధ విధానమును తీవ్రముగా ఖండించుచున్నారు. మైసూరు సంస్థాన ప్రజలు తమ పోరాటమువల్లను, త్యాగమువల్లను కొన్ని హక్కులను సంపాదించగలిగినప్పటికిని, మైసూరు ఒడంబడిక వల్ల జాతీయ పతాకమును నిర్విఘ్నముగా ఎగురవేయుటకు గల హక్కు రద్దుచేయబడినది గాన, ఆ ఒడంబడిక సంస్థాన ప్రజలపై బలవంతముగా రుద్దబడిన లొంగుబాటు అని యీ కమిటీవారభిప్రాయ పడుచున్నారు. జాతీయ పతాకము నెగురవేయుటకై చేయబడిన అవమాన షరతులను యీ కమిటీవారు ఖండించుచూ, నిరంకుశ విధానమునకు, ప్రజా తంత్ర పద్ధతికిని కూడ ప్రజలు ఒకేసారి జోహారులు చేయుదని నిర్బంధించుట తగని పనియని కఠినముగా నిరసించుచున్నారు.

"సంస్థానాధీశ్వరులు విదేశీయులు కారుగాన, వారుమనకు శత్రువులుకారని సర్దార్ వల్లభాయి గారిచ్చిన సలహా, స్వదేశ సంస్థానములయెడల కాంగ్రెసు తీసుకొన్న వైఖరికి భిన్నముగను, సంస్థాన ప్రజల పోరాటమును తప్పు త్రోవలలో నడిపించునట్టిదిగను, ఉన్నందున, యీ కమిటీవారు మిగుల చింతిల్లుచున్నారు, బ్రిటిషు ఇండియా యందలిగాని, స్వదేశ సంస్థానముల యందలిగాని, పోరాటము విదేశ ప్రభుత్వమునకు ప్రజలకు మధ్యమాత్రమే కాదనియు, దోపిడీచేయు సామ్రాజ్యవాదులు వారి హితులైన దేశీయ దోపిడీగాండ్రు ఒక వైపునను ప్రజాతంత్రకక్షులు స్వాతంత్ర్య పిపాసకులు మరొక వైపునను ఉండి పోరుసల్పుచున్నారనియు యీ కమిటీవారు ఖచ్చితముగా తెల్పుచున్నారు. సంస్థానాధీశ్వరుల పరిపాలన నాశనమొనర్చుటకు స్వదేశ సంస్థానములలో పోరాటము సాగుచుండవలెననియు, బ్రిటిషు ఇండియా ప్రజలతోకలసి వారుకూడ భారతదేశ మంతటిలోను సంపూర్ణ ప్రజాపరిపాలనను స్థాపింప వలసియున్నదనియు యీ కమిటీవారు నొక్కి చెప్పుచున్నారు."

హిందూ - ముస్లిం సమస్య

"మత కలహము లంతరింపజేసి, జాతీయైక్యత నెట్లు పెంపొందింప వలెనను సమస్య ప్రజాసామాన్యము తమ ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యమునకై సల్పు పోరాటమువల్లను, పీడిత ప్రజల ఆర్థిక - రాజకీయావసరములను తీర్చుకొనుటకై పొందు సంఘీభావమువల్లను పరిష్కారము కాగలదని కాంగ్రెసు సోషలిస్టు పార్టీయొక్క అభిప్రాయమై యున్నది.

"కాబట్టి, యిదివరలో కాంగ్రెసు సంస్థ హిందూ మహమ్మదీయ నాయకులతో చేసికొనిన ఒడంబడికలు, యీ సమస్యా పరిష్కారమున కవలంబింపబడిన యితర పద్ధతులు, తప్పు గమ్యస్థానమునుబట్టి వెళ్లెను, కాబట్టి అవి విఫలముకాక తప్పదని పార్టీయొక్క అభిప్రాయమై యున్నది.

"గత రెండు సంవత్సరములనుండి ముస్లిం ప్రజలలో కాంగ్రెసు దగ్గర సంబంధమును కలిగియుండి పనిచేయు విధానమును కాం. సో. పార్టీ అభినందించి యుండెను. కాని, గత కొలది మాసములనుండి అట్టి ప్రయత్నములలో చురుకుదగ్గి, అభివృద్ధి నిరోధకులైన కొద్దిమంది మతకక్ష నాయకులతో రాయబారములు తిరిగి సాగించుచున్నారు.

"మహమ్మదీయ ప్రజాసామాన్యముతో ప్రత్యక్ష సంబంధమును కలిగియుండి కార్య విధానములో పాల్గొను పద్ధతివల్ల యింతవరకు ఉపయోగము కలిగినప్పటికి, ఆపద్ధతి యింకను కొంతకాలము అమలులో నుంచబడలేదని పార్టీ యొక్క అభిప్రాయము.

"మతద్వేషముల ద్వారా, మతకలహాల ద్వారా, కాంగ్రెసు మంత్రివర్గములను చికాకు పెట్టునను భయమువల్లనే ముస్లింలీగుతో రాయబారములునల్పి, సమస్యను పరిష్కరించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఈ ప్రయత్నములు భగ్నముకాక తప్పవు. భగ్నమైనచో, వాతావరణము మరింత పాడగును. ఎందువల్లనంటే, అభివృద్ధి నిరోధకులైన ముస్లిం నాయకులకు యిదివరకు లేనిబలము, గౌరవము యిచ్చితిమన్నమాట. అట్లుగాక, యీ ప్రయత్నములు సఫలమగుచో, జాతీయతకు, ప్రజాతంత్ర పద్ధతికి భిన్నమైన షరతులలో జయప్రదమగును. అనగా, ప్రజా బాహుళ్యముయొక్క అభివృద్ధిని అరికట్టుటకు హిందూ జమీందార్లు, మహమ్మదీయ జమీందార్లు, హిందూ ధనాఢ్యులు, మహమ్మదీయ ధనాఢ్యులు ఏకమైనారని అర్థము, అనగా, కాంగ్రెసుయొక్క స్థితి కొంత వెనుకకు వెళ్ళినదని అర్థము.

"భారతజాతీయ కాంగ్రెసు దేశమందలి సర్వజనులకు ప్రాతినిధ్యము వహించగల హక్కును విడనాడదని పార్టీవారు గట్టిగా నమ్ముచు, ముస్లింలీగువంటి మత సంస్థలతో రాయబారములు నిష్ఫలములని కాంగ్రెసు కమిటీ గ్రహించినపుడు, ముస్లిం ప్రజా సామాన్యము కాంగ్రెసు వైపునకే వత్తురని విశ్వసించుచున్నారు.

(మిగతా 15 వ పేజీలో)

(14వ పేజీ తరువాయి)

"కాంగ్రెసు మంత్రివర్గములు వైఫల్యముపాలౌచున్నవి. నిష్టుర శాసనములు చేయుటవల్లను, ముస్లిం ప్రజా సామాన్యము యొక్క సక్రమ కోరికలను నెరవేర్చుటలోను వారి హక్కులను కాపాడుటలోను కాంగ్రెసు సంస్థ తగినశ్రద్ధ తీసుకొన్న యెడల యివి సాధ్యమగునని కాం. సో. పార్టీవారభిప్రాయ పడుచున్నారు. అల్పసంఖ్యాకులు కాంగ్రెసు తమదిగా పరిగణించు కొనుటకు మానసికంగా కొన్ని ఆటంకములు ఉన్నను, కాంగ్రెసు సంస్థలో మత ద్వేషముల కెట్టి స్థానములేకుండ తగిన వాతావరణమును సృష్టించినయెడల, అట్టి ఆటంకములు మాయమగును కావున, అట్టి విధానమును ఆచరణలో పెట్ట వలసినదిగా యీ సమితివారు హెచ్చరించు చున్నారు."

బాట్లీవాలా పై కేసు.

"కామ్రేడ్ బాట్లీవాలాపై తీసుకొనబడిన శిక్షణచర్యను యీ సమితి వారంగీకరించు చున్నారు. బొంబాయిరాష్ట్ర పార్టీయొక్క సాధారణ సమావేశమునకు ముందు అప్పటి కార్యనిర్వాహక వర్గం సభ్యులెవరు అవు చేసెదరో చేయరో తెలియ జేయవలెనని కోరుచున్నారు. అవుచేయని పక్షమున, అప్పుడు అ. భా. కాం. సో. పార్టీకార్య నిర్వాహకులు సరియైనదని తలచినచో, మహా రాష్ట్ర సోషలిస్టు పార్టీలో ఆయన చేరవచ్చును."

ట్రేడ్ యూనియన్ ఐక్యత.

ఈమధ్య దేశమందలి రెండు ట్రేడుయూనియన్ సంస్థలును ఒకటై పనిచేయుట శుభావహమని సమితివారు అభినందించుచు మరొక తీర్మానము చేసిరి.

★

రామచంద్రపురం తాలూకా యువజన మహాసభ.

19 జూన్ 1938. ఆదివారం.

కోరుమిల్లిలో జరుగును.

సభాధ్యక్షులు— కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణ.
ప్రారంభోపన్యాసకులు— కామ్రేడ్ పెన్మెత్స అనంతం, బి.ఏ.
పతాకోత్సవము— కామ్రేడ్ మద్దూరి అన్నపూర్ణయ్య.

కార్యక్రమము.

జూన్ 19 ఆదివారం - ఉదయం 7 గంటలు - ఊరేగింపు.
.. 9 గంటలు - పతాకోత్సవము.
.. 10 గంటలు - విషయ నిర్ణయ సభ.
మధ్యాహ్నం 1 గంటకు - సభాప్రారంభము.
ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసము.
ప్రారంభోపన్యాసము.
అధ్యక్షోపన్యాసము.
తీర్మానములు.

తాలూకాలోని యువకులు, ఉద్యమాభిమానులు ఎల్లరు విచ్చేసి సభను జయప్రదముగా జరుప ప్రార్థన.

కోరుమిల్లి 3-6-38. | ఇట్లు, చింతం సత్యనారాయణ దాసు. ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

రాయలసీమ యువజన సంఘం.

ఈ క్రిందివారు "రాయలసీమ యువజన సంఘ" కార్యనిర్వాహక వర్గముగా ఎన్నుకొనబడిరి.

అధ్యక్షుడు:- కె. వి. రామకృష్ణా ఎం. ఏ., బి. యల్.,
ఉపాధ్యక్షుడు:-లక్, సుబ్బరామా బి. ఏ.,
జనరల్ సెక్రటరీ:-డి. యస్. సుబ్బారావు
సంయుక్త కార్యదర్శి:-డి. సీతారామయ్య బి. ఏ.

★

బందరు

వార్తా పత్రికలమ్మువారి సంఘము.

బందరు టౌనులో వార్తా పత్రికలమ్ము వారందరు ఒక సంఘముగా నుండవలసిన లాభముల గుర్తించి ఒక సంఘమును 1—6—38 తేదీన ఏర్పాటు చేసికొనిరి. బహు స్వల్ప జీతముతో వారు నౌకరీలు చేయుచున్నారు. జీతముల వృద్ధి కొరకు పోరాడ దలచిరి.

పుల్మిడిశెట్టి సుబ్బారావుగారిని అధ్యక్షులుగాను మల్లపల్లి సోములు సెక్రటరీగాను ఎన్నుకొనిరి. కామ్రేడ్ ముసునూరి భాస్కరావు సంఘము ఏర్పాటు చేయుటకు కృషిచేసిరి.

—:o:—

Printed, Edited and Published by M. Annapurniah at Navasakti Press, Governorpet, Bezwada.

END OF VOLUME